
MAHANAGAR DINAPATRIKA

మహానగర్

విజయవాడ | సంపుటి : 10 | సంచిక : 311 | పేజీలు : 8 | శనివారం 31 అక్టోబర్ 2026 | వెల : 6-00



మీ కష్టం తెలుసు..

తప్పకుండా ఆదుకుంటాం

- సాధారణ స్థితికి తెచ్చేందుకే నిరంతరం శ్రమిస్తున్నాం
- పంటల బీమాతోనే ప్రతిరైతుకూ ధీమా
- డెల్టా కాలువల ఆధునీకరణతో ముంపు తొలగిస్తాం
- తుఫాను బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా
- షెల్టర్లలోని బాధితులకు బియ్యం, సరుకులు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి



నరసాపురం, మహానగర్: అర్నబ్ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులు, నష్టాలకు గురైన కొబ్బరి రైతులు, మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా రెండో రోజు పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించి, రైతులు, మత్స్యకారులు, స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడారు. పంట నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రైతులు పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టం జరిగినప్పుడు బీమా ద్వారా పరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. రైతులు కష్టపడి పండించిన పంటకు నష్టం వాటిల్లకుండా చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పంట కాలువల్లో నీటి ప్రవాహం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గోదావరి డెల్టా కాలువల ఆధునీకరణకు రూ.3 వేల కోట్లు కేటాయించామని, పనులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు మొగ్గు చూపాలని సూచించారు. దీనివల్ల పంటలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు. - మిగతా 2లో

మత్స్యకారుల సమస్యలపై ఆరా

- పడవలకు బీమా కల్పించే యోచన
- నష్టంపై పవన్ కల్యాణ్ సమీక్ష
- ఉప్పాడ రక్షణ గోడ పనులు వేగవంతం
- కాకినాడలో విద్యుత్ అంతరాయం
- ఉప్పాడలో భారీగా తీర కోత
- బీచ్ రోడ్డు ధ్వంసం.. రాకపోకలు బంద్
- 54,435 హెక్టార్లలో పంట నష్టం

అమరావతి, మహానగర్

అర్నబ్ తుపాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. అమరావతి నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో



ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు - మిగతా 2లో

బాబు పాలనలో ధరల షాక్



- ధరల పెరుగుదలపై జగన్ ఆందోళన
- చంద్రబాబు పాలనపై విమర్శలు
- నిత్యావసరాల ధరలతో పోలిక
- బియ్యం ధర రూ.2,375కు పెంపు
- పామాయిల్ ధర రెట్టింపునకు పైగా
- సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరకు రెక్కలు

2లో



యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

- యూసీసీ అమలు చేస్తాం
- 30 ఏళ్ల వరకు ఎస్పీకి అధికారం లేదు
- రామభక్తులపై కాల్పులను గుర్తుచేసిన షా
- ఓటు చోరీపై చర్చకు సిద్ధం
- యూసీసీపై దేశవ్యాప్త చర్చ

5



కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై కీలక నిర్ణయం

- మధ్యవర్తిగా జస్టిస్ దేశాయ్ నియామకం
- ఇరుపక్షాల అంగీకారంతో నిర్ణయం
- పరిష్కారానికి నిపుణుల సహకారం
- మధ్యవర్తిత్వానికి పూర్తి సహకారం
- నాలుగు వారాల తర్వాత సమీక్ష
- విచారణ నిలిపివేతకు గతంలో నిరాకరణ



ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

5

- చివరి శ్వాస వరకు ప్రజాసేవ.. దేశం కష్టాల్లో ఉంటే సంబరాలా?
- ఎరువులు, గ్యాస్‌పై దుష్ప్రచారం.. రైతులపై ధరల భారం పడనివ్వం
- రైతు సంక్షేమమే లక్ష్యం.. పీఎం-కిసాన్‌కు రూ.4.5 లక్షల కోట్లు
- బనాస్కాంత రైతులపై ప్రశంసలు.. పశుసంవర్ధక రంగానికి ప్రోత్సాహం

జనవరి 25 నుంచి జనగణన

- ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మినహాయింపు
- మార్చి 1 అర్ధరాత్రి కీలక గడువు
- జనవరి 10 నుంచే స్వీయ నమోదు
- రెండు దశల్లో జనాభా లెక్కింపు
- జనగణనకు రూ.11,718 కోట్ల కేటాయింపు
- కరోనా కారణంగా ఐదేళ్లు ఆలస్యం
- చివరిసారిగా 2011లో జనాభా లెక్కింపు



5

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత
- వరుస ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ సీఎం హరీశ్ రావత్

5



మహానగర్

క్లీన్ ఎనర్జీ రంగానికి కొత్త ఊపు

2030 నాటికి 220 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా భారత్ అడుగులు

ప్రస్తుత హరిత ఇంధన సామర్థ్యంలో ప్రైవేటు రంగానిదే 74 శాతం వాటా

నవంబర్ 2 నుంచి న్యూఢిల్లీలో భారత్ రిన్యూవబుల్ ఎనర్జీ సమిట్



న్యూఢిల్లీ, మహానగర్

భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగం భారీ పెట్టుబడులు, దేశీయ ఉత్పాదక సామర్థ్యం, విద్యుత్ నిల్వ వ్యవస్థల విస్తరణతో సరికొత్త ప్రగతి దిశగా పయనిస్తోంది. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న భారత్‌కు 2027 నుంచి 2030 మధ్య క్లీన్ ఎనర్జీ విలువ ఆధారిత రంగాల్లో సుమారు 220 బిలియన్ డాలర్లు (రూ.18.5 లక్షల కోట్లకు పైగా) పెట్టుబడులు వచ్చే అవకాశాలున్నాయి. కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ జె.వి.ఎన్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ హరిత ఇంధన పరివర్తనలో ప్రైవేటు రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. 2026 ఆగస్టు నాటికి దేశ శిలాజేతర ఇంధన సామర్థ్యం 304 గిగావాట్లను దాటిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే రికార్డు స్థాయిలో 55.29 గిగావాట్ల సామర్థ్యం అదనంగా చేరిందని వెల్లడించారు. 2030 లక్ష్యాన్ని చేరుకోవడానికి మరో 195 గిగావాట్ల సామర్థ్యాన్ని జోడించాల్సి ఉందని, ఇందుకు ప్రాజెక్టుల అమలు, గ్రిడ్ మౌలిక సదుపాయాలు, ఉత్పాదక సామర్థ్యాల పెంపు కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో ప్రైవేటు కంపెనీల వాటా సుమారు 74 శాతంగా ఉందన్నారు. దేశీయంగా సోలార్ మాడ్యూల్ ఉత్పాదక సామర్థ్యం 225 గిగావాట్లకు, సోలార్ సెల్ సామర్థ్యం 37 గిగావాట్లకు చేరగా, పవన విద్యుత్ టర్బైన్ల తయారీ సామర్థ్యం 24 గిగావాట్లుగా ఉందని వివరించారు. 2014 నుంచి 2026 మధ్య ఈ రంగానికి 22 బిలియన్ డాలర్లకు పైగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, 130 బిలియన్ డాలర్ల దేశీయ పెట్టుబడులు లభించాయని తెలిపారు. పెరుగుతున్న హరిత విద్యుత్ ఉత్పత్తికి అనుగుణంగా విద్యుత్ గ్రిడ్ వ్యవస్థను ఆధునీకరించడం, నిల్వ సామర్థ్యాన్ని పెంచడం అవసరమని పేర్కొన్నారు. 2031-32 నాటికి దేశానికి సుమారు 411 గిగావాట్ అవర్స్ విద్యుత్ నిల్వ సామర్థ్యం అవసరమవుతుందని అంచనా వేశారు. వికేంద్రీకృత పునరుత్పాదక ఇంధన పథకాల ద్వారా సామాన్యులు, రైతులకు ప్రయోజనం చేకూరుతోందని, పీఎం సూర్య ఘర్ పథకం 60 లక్షల గృహాలకు చేరువవగా, పీఎం-కుసుమ్ ద్వారా సుమారు 30 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని తెలిపారు. 2047 నాటికి 1,800 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యం, 2070 నాటికి నెట్‌జీరో ఉద్గారాల లక్ష్యాలను సాధించాలని భారత్ సంకల్పించిందన్నారు. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ద్వారా 2030 నాటికి 50 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ హరిత పరివర్తన ద్వారా దేశంలో సుమారు 34 లక్షల పర్యావరణహిత ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 2 నుంచి 5 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 'భారత్ రిన్యూవబుల్ ఎనర్జీ సమిట్ అండ్ ఎక్స్‌పో--2026' నిర్వహించనున్నారు. దీనితో పాటు 9వ అంతర్జాతీయ సోలార్ అలయన్స్ అసెంబ్లీ, 4వ అంతర్జాతీయ గ్రీన్ హైడ్రోజన్ సదస్సు కూడా జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో 75కు పైగా దేశాల ప్రతినిధులు, 400 మందికి పైగా ప్రదర్శకులు, 500 మంది వక్తలు పాల్గొననున్నారు. విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులకు ఈ సదస్సు అంతర్జాతీయ వేదికగా నిలవనుంది.

పోలీసు ఆయుధాలపై ప్రజలకు అవగాహన

పావురాలు, బెలూన్లు ఎగురవేసి ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు

ఆధునిక ఆయుధాలు, పోలీసు వాహనాలు, డ్రోన్లు, సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

భవిష్యత్తులో పోలీసు శాఖలో చేరి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు పిలుపు





విజయవాడ క్రైమ్, మహానగర్

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పావురాలు, బెలూన్లు ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ దేశంలోని అత్యుత్తమ పోలీస్ శాఖల్లో ఒకటిగా గుర్తింపు పొందిందని, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను గౌరవప్రదంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు శాఖ విధులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలకు వేగంగా సేవలు అందించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా నియంత్రించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో భాగంగా పోలీసుల వద్ద ఉన్న అత్యాధునిక ఆయుధాలు, వాహనాలు, డ్రోన్లు, సీసీ కెమెరాలు, ఎఫ్ఆర్ఎస్ కెమెరాలు, సైబర్ నేరాల నియంత్రణకు వినియోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. డాగ్ స్క్వాడ్, ఏపీఎస్‌డీఆర్ఎఫ్, సిటీ సెక్యూరిటీ వింగ్, కమ్యూనికేషన్, క్రైమ్ స్పాట్, ట్రాఫిక్ విభాగాల పనితీరుతో పాటు వాటర్ కెనాన్, వజ్ర, ఫాల్కన్ వాహనాల వినియోగాన్ని విద్యార్థులకు వివరించారు. ఆధునిక పోలీసు వ్యవస్థ, సేవలను పరిశీలించి స్ఫూర్తి పొందిన విద్యార్థుల్లో కొందరైనా భవిష్యత్తులో పోలీసు శాఖలో చేరి సమాజానికి నిస్వార్థంగా సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, తిరుమలేశ్వర రెడ్డి, షిరిన్ బేగం, కె.జి.వి. సరిత, ఏ.బి.టి.ఎస్. ఉదయరాణి, కృష్ణ ప్రసన్న, పోలీసు అధికారులు జి. రామకృష్ణ, బి. సత్యనారాయణ, ఏఆర్ ఏడీసీపీ ఎన్.వి. రమణ, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు మేయర్ పీఠం కోసం హోరాహోరీ

ఏలూరు : ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల్లో అమలులోకి వచ్చిన ప్రత్యక్ష ఎన్నికల విధానంతో ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కోసం హోరాహోరీ సమరం నడుస్తోంది. కూటమి పొత్తు ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన ఈ మేయర్ స్థానానికి ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలవగా.. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గంటా మోహన్ రావు ప్రత్యర్థిగా తలపడుతున్నారు.కూటమి అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికి స్థానిక రాజకీయాల్లో దశాబ్దాల క్షేత్రస్థాయి అనుభవం అతిపెద్ద బలం. గతంలో సుదీర్ఘకాలం టీడీపీలో ఉండి, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆయనకుంది. 2019 నుంచి ఏలూరు జనసేన ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ పార్టీ కేడర్‌ను నిర్మించడంతో పాటు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్‌గా కార్మిక, ప్రజా సంఘాలతో ఆయనకు బలమైన అనుబంధం ఉంది. దీనికితోడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చరిష్మా, టీడీపీ-జనసేన సంప్రదాయ కాపు, బీసీ, బలిజ ఓటు బ్యాంకు ఒక్కతాటిపైకి రావడం ఆయనకు కొండంత అడ్వాంటేజ్. అయితే, ఏలూరు మేయర్ సీటు తమకే కావాలంటూ ప్రారంభంలో స్థానిక టీడీపీ కేడర్, ఆశావహులు వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి, ఎమ్మెల్యే బడేటి చంటి వర్గంతో సమన్వయం సాధించడంలో తొలుత ఎదురైన అంతర్గత అసంతృప్తి అప్పలనాయుడికి కొంత ప్రతిబంధకంగా మారాయి.మరోవైపు వైసీపీ అభ్యర్థి గంటా మోహన్ రావు కూడా నగరంలో బలమైన ఆర్థిక, సామాజిక వనరులున్న నాయకుడిగా బరిలోకి దిగారు. నగరంలోని బీసీ వర్గాలతో పాటు, సంప్రదాయంగా వైసీపీ వెన్నంటి నిలిచే మైనార్టీ, ఎస్సీ , కొన్ని కార్మిక వాడల ఓటు బ్యాంకుపై ఆయన ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమలైన సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ, ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రచారం చేస్తూ కేడర్‌ను మోహరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, గత మున్సిపల్ పాలకవర్గంపై ఏలూరు ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, గతంలో నగరంలో తాగునీటి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ నగరవాసుల మదిలో ఉండటం వైసీపీకి అతిపెద్ద మైనస్. అదీగాక, ఓటమి భయంతో నగరానికి చెందిన మాజీ మంత్రులు, కీలక వైసీపీ నేతలు ప్రచారానికి మొహం చాటేయడం, ఆయనకు పూర్తిస్థాయి అంగబలం కరువవ్వడం ప్రధాన బలహీనతగా మారింది.ఈ ఎన్నికల్లో డివిజన్ల స్థాయిలో కార్పొరేటర్ అభ్యర్థుల బలం మేయర్ పోరును ప్రత్యక్షంగా శాసిస్తోంది. నగరంలోని 62 డివిజన్లలో దాదాపు అన్ని చోట్లా కూటమి శ్రేణులు ముందస్తుగా సమన్వయ కమిటీలు వేసుకుని, బూత్ లెవల్ ప్రచారంలో స్పష్టమైన పైచేయి సాధించాయి. గతంలో తమ మధ్య ఉన్న అసంతృప్తులను పక్కనబెట్టి.. టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జనసేన నేతలు ఏకతాటిపైకి వచ్చి అప్పలనాయుడి తరఫున ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు, వైసీపీకి చాలా డివిజన్లలో సమర్థులైన కార్పొరేటర్ అభ్యర్థులే దొరక్కపోవడం, బరిలో ఉన్నవారు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చతికిలపడటం మేయర్ అభ్యర్థి గంటా మోహన్ రావుకు క్షేత్రస్థాయిలో గొడ్డలిపెట్టుగా మారింది. సామాజిక సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. ఏలూరు నగరంలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న బీసీ, కాపు, వైశ్య, ఉద్యోగ వర్గాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి ఎజెండా, పెన్షన్ల పెంపు, దీపం-2' వంటి సంక్షేమ పథకాల వైపే స్పష్టంగా మొగ్గుచూపుతున్నాయి. అప్పలనాయుడికున్న క్లీన్ ఇమేజ్, స్థానిక నాయకత్వ పట్టు ఆయనకు సాధారణ తటస్థ ఓటర్లలోనూ ఆదరణ తెచ్చిపెడుతోంది. వైసీపీ కేవలం తమ పాత సంప్రదాయ ఓట్లను మాత్రమే నిలుపుకోగలుగుతుండగా, కొత్తగా ఓటర్లను ఆకర్షించే అంశాలేవీ ఆ పార్టీ వద్ద లేకపోవడం ప్రచారంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.మేయర్ ప్రత్యక్ష పోరులో కూటమి-జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికే దాదాపు 65 నుంచి 70 శాతం మేర స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తున్నాయి. టికెట్ కేటాయింపు సమయంలో తలెత్తిన విభేదాలను అధిగమించి కూటమి శ్రేణులు ఏకతాటిపైకి రావడం ఆయనకు అతిపెద్ద రక్షాకవచంగా మారింది. దీంతో గంటా మోహన్ రావు గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుని, అక్కడ జనసేన జెండా ఎగరడం దాదాపు లాంఛనమేనని అనుకోవచ్చు.



మీ కష్టం తెలుసు..
తప్పకుండా ఆదుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

తుఫాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేల కూలాయని సీఎం తెలిపారు. రేపు సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు. తొలుత గృహాలకు, ఆ తర్వాత వ్యవసాయ అవసరాలకు విద్యుత్ సరఫరా అందిస్తామన్నారు. అవసరమైన అదనపు సిబ్బందిని తెలంగాణ నుంచి కూడా రప్పిస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి.. కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సీఎం సహకరించారు. విపత్కర పరిస్థితుల్లో నూ శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు. పశ్చిమగోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు నేల కూలాయని, వాటి వ్యర్థాలను త్వరితగతిన తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తుఫాను గాలుల కారణంగా కొబ్బరి చెట్లు, వరి పంటలు దెబ్బతిన్నాయని, బాధిత రైతులకు న్యాయం చేస్తామన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థలోనూ కొంత అంతరాయం ఏర్పడిందని, ప్రైవేటు టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సిగ్నల్స్ సమస్య తలెత్తిందని తెలిపారు. వీటిని కూడా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామంలోని తుఫాను షెల్టర్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. నాలుగు రోజులుగా అక్కడ ఆశ్రయం పొందుతున్న మహిళలు, ఇతర బాధితులతో మాట్లాడారు. తుఫాను తీరం దాటే సమయంలో తీవ్ర ఆందోళనకు గురయ్యామని వారు సీఎంకు వివరించారు. తుఫాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, అందువల్ల ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించ గలిగామని సీఎం తెలిపారు. వశిష్ట గోదావరిలో ఎదురవుతున్న సమస్యలను మత్స్యకారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సముద్ర ముఖద్వారం వద్ద కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా చేపల వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మాట్రేవు గ్రామం లోని తుఫాను షెల్టర్ సందర్శన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. అర్నబ్ తుఫాను ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించానన్నారు. ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పారు. రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ వాతావరణ పరిస్థితులను అంచనా వేసి ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేశామని వివరించారు. కలెక్టర్లు, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేశామని తెలిపారు. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగామని, దురదృష్టవశాత్తూ ఏడుగురు మృతి చెందారని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామన్నారు. తుఫాను వల్ల ప్రాథమికంగా రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపించామని, పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని తెలిపారు. నష్ట తీవ్రతను అంచనా వేసేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని, ప్రజల భాగస్వామ్యంతో విపత్తును సమర్థంగా ఎదుర్కొన గలిగామని సీఎం అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువులను నింపేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదికి మూడు విడతల్లో మొత్తం రూ.20 వేలు అందిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా రెండో విడతగా రూ.7 వేల చొప్పున రైతులకు జమ చేశామన్నారు. తుఫాను కారణంగా పంటలు నీట మునిగిన రైతులను కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తుఫాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, వంట నూనె, బంగాళదుంపలు తదితర నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని సీఎం తెలిపారు. సహాయ కార్యక్రమాల్లో భాగంగా బాధితులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నప్పటికీ తుఫాను బాధితుల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. మీడియా సమావేశం అనంతరం ముఖ్యమంత్రి తుఫాను బాధితులకు స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. సీఎం వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

బాబు పాలనలో ధరల షాక్

తాడేపల్లి

ఏపీలో సామాన్యులకు దడ పుట్టిస్తున్న అన్ని రకాల చార్జీలు, ధరల పెరుగుదలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో ప్రస్తుత ధరలు చూస్తే షాక్ కొడుతున్నాయన్నారు. ఏపీలో అంతకంతకూ పెరుగుతున్న ధరలపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ మేరకు తమ ప్రభుత్వ హయాంలోని ధరలకు, ప్రస్తుత చంద్రబాబు పాలనలోని ధరలకు మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. 2024లో జగన్ ప్రభుత్వంలో ఉన్న నిత్యావసర వస్తువుల ధరలు.. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం లోని ధరలను పోలుస్తూ ట్వీట్ చేశారు. "మా హయాంలో సోనామసూరి బియ్యం రూ.1400 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.2,375కు పెరిగింది. మా హయాంలో పామాయిల్ వంటనూనె రూ.85 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.165కు పెరిగింది. మా హయాంలో సన్‌ఫ్లవర్ వంటనూనె రూ.110 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.189కి పెరిగింది. మా హయాంలో కిలో ఉల్లిపాయలు రూ.15 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.80కి పెరిగింది" అని ఇలా నిత్యావసర వస్తువుల ధరలతో పాటు కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు తదితర అన్నీ పెంచేసిన చంద్రబాబు.. ప్రజల వెన్ను విరుస్తున్నారని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

మత్స్యకారుల సమస్యలపై చర్చ

-మొదటిపేజీ తరువాయి

మాధవ్ పాల్గొన్నారు. జిల్లాలో తుపాను వల్ల జరిగిన నష్టం, చేపట్టిన సహాయక చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. "తీరప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి. వేట పడవలకు బీమా కల్పించే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన ఉంటుంది. ఉప్పాడ తీరప్రాంత రక్షణ గోడ పనులు వేగవంతం చేయాలి. మత్స్యకారుల సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తా." కాకినాడను అతలాకుతలం చేసిన అర్నబ్ : అర్నబ్ తుపాను కాకినాడ నగరాన్ని అతలాకుతలం చేసింది. తుపాను ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు నేలకొరిగి విద్యుత్ తీగలపై పడటంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తుపాను ప్రభావం తగ్గి మూడు రోజులు గడుస్తున్నా నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఇంకా పూర్తిస్థాయిలో పునరుద్ధరణ కాలేదు. మూడు రోజులుగా కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో అలల తాకిడికి తీరం కోతకు గురైంది. ఇటీవల ఎత్తుగా నిర్మించిన రాళ్లగట్టును సైతం అలలు దాటుకుని విరుచుకుపడ్డాయి. ఉప్పాడ సమీపంలోని కొత్తపట్నం, కొత్తపేట, పల్లిపేట, సుబ్బంపేట, రంగంపేటతో పాటు ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు చాలా ప్రదేశాల్లో పూర్తిగా దెబ్బతింది. రాకపోకలు స్తంభించిపోయాయి. మరోవైపు అర్నబ్ తుపాన్ రైతన్నల ఆశలను గల్లంతు చేసింది. కాకినాడ జిల్లాలో కురిసిన వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా జిల్లాలో 54,435 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ పంటలకు సంబంధించి 4,183 హెక్టార్లలో వరి, 720 హెక్టార్లలో మినుము, అయిదు హెక్టార్లలో పత్తి, రెండు హెక్టార్లలో పెసర పంటకు నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాలు, ప్రత్యేక నిఘా ఏర్పాటు

పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి సైలెంట్ పీరియడ్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి

కౌంటింగ్ ప్రారంభమైన 12 గంటల్లోపు ఫలితాల ప్రకటనకు ముందస్తు ఏర్పాట్లు

రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునేఠా



విజయవాడ, మహానగర్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునేఠా సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ఓటర్లలో పూర్తి విశ్వాసం కలిగించేలా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, నిబంధనల ఉల్లంఘనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునేఠా, ఐజీ రాజకుమారి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి మల్లికార్జున జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు, భద్రత, పోలింగ్ కేంద్రాల తనిఖీలు, సిబ్బంది రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ, ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయ కుమార్, జెడ్పీ సీఈఓ పి.సుశీల, డీపీఓ సీతా మహాలక్ష్మి, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నిరంతర పర్యవేక్షణ, ఎప్పటికప్పుడు సమాచార సేకరణ, అధికారుల మధ్య సమన్వయం కీలకమని తెలిపారు. గతంలో కడప జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించిన అనుభవాలను ప్రస్తావిస్తూ, క్షేత్రస్థాయి పర్యటనలు, నిరంతర సమీక్షల ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాల్లో క్యూ లైన్లు, సిబ్బందికి గది వసతులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిబ్బంది రవాణాకు అవసరమైన వాహనాలు, రూట్ చార్టులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, భవనాలకు జరిగిన నష్టాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలలోపు అన్ని పోలింగ్ కేంద్రాల భౌతిక తనిఖీలు పూర్తి చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సున్నిత, అత్యంత సున్నిత కేంద్రాల్లో ఓటు రహస్యతకు భంగం కలగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్ల విధుల నిర్వహణ, నివేదికల సమర్పణను పర్యవేక్షించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి సైలెంట్ పీరియడ్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రచారం, మద్యం సరఫరాపై నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. స్థానిక ఓటర్లు కాని రాజకీయ నాయకులు, బయటి వ్యక్తులు నియోజకవర్గ పరిధిలో ఉండకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, గెస్ట్ హౌస్‌లు, కల్యాణ మండపాలు, ఇతర వసతి కేంద్రాలను తనిఖీ చేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు రెండు విడతలుగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, కౌంటింగ్ ప్రారంభమైన 12 గంటల్లోపు ఫలితాలు ప్రకటించే లక్ష్యంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఓటర్లకు పూర్తి భద్రత కల్పిస్తూ ఎన్నికల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునేఠా అధికారులను ఆదేశించారు.

నిర్మాణ రంగంలో పర్యావరణహిత విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

నికర శూన్య కర్బన ఉద్గారాల సాధనకు సమగ్ర ప్రణాళికలు అవసరం

సుస్థిర పట్టణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ దిశగా సమష్టి కృషి అవసరం

వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో సుస్థిర మౌలిక వసతులు కీలకం

జాతీయ సదస్సులో ముఖ్యోపన్యాసం చేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, మహానగర్

దేశంలో సుస్థిరమైన, తక్కువ కర్బన ఉద్గారాలు కలిగిన, వాతావరణ మార్పులను తట్టుకోగల పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిర్మాణ రంగం, పట్టణ ప్రణాళిక, రియల్ ఎస్టేట్, సుస్థిర మౌలిక వసతుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. జాతీయ ప్రాధాన్యత కలిగిన విద్యాసంస్థ విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ).. నీడ్ మిషన్ సహకారంతో శుక్రవారం ఎస్‌పీఏలో "నిర్మిత పర్యావరణంలో నికర శూన్య కర్బన ఉద్గారాలు: భవనాల నుంచి నగర ప్రాంతాల వరకు – వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యంగా నిర్మాణ శాస్త్రం, పట్టణ ప్రణాళిక, రియల్ ఎస్టేట్, సుస్థిర మౌలిక వసతుల సమన్వయం" అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో ప్రముఖులు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారులు, వృత్తి నిపుణులు, పరిశోధకులు, పారిశ్రామిక ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని దేశంలో సుస్థిర అభివృద్ధి, తక్కువ కర్బన ఉద్గారాలు, వాతావరణ మార్పులను తట్టుకోగల నిర్మాణ వ్యవస్థల అభివృద్ధిపై చర్చించారు. సదస్సులో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుస్థిర పట్టణాభివృద్ధి, సమన్వయ పాలన, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణ అంశాలను అంతర్భాగం చేయడం ద్వారా వికసిత్ భారత్ ఏ2047 లక్ష్య సాధనకు దోహదపడుతుందని వివరించారు. ఎస్‌పీఏ విజయవాడ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ అమితవ సర్కార్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడంలో నిర్మాణ రంగం, పట్టణ ప్రణాళిక, అనుబంధ రంగాల మధ్య సమన్వయం, పరస్పర సహకారం అవసరమన్నారు. ఎస్‌పీఏ విజయవాడ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. రమేష్ శ్రీకొండ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, నిర్మిత పర్యావరణ రంగంలో వినూత్న విధానాలను ప్రోత్సహించేందుకు సంస్థ కట్టుబడి ఉందన్నారు. అన్నా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ మాజీ డీన్ డాక్టర్ మోన్సింగ్ దేవదాస్.. సుస్థిర, పర్యావరణహిత అభివృద్ధి, నిర్మాణ పద్ధతుల ప్రోత్సాహంలో నిర్మాణ విద్య, పరిశోధనలు, వృత్తిపరమైన అనుభవాల పాత్రను వివరించారు. విభా సెక్రటరీ జనరల్ పి.ఏ.వివేకానంద మాట్లాడుతూ దేశ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమష్టి భాగస్వామ్యం, సంస్థల మధ్య సహకారం, విజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడం ఎంతో అవసరమన్నారు. స్టూడియో చింతల అధిపతి, ఆర్కిటెక్ట్ దివాకర్ చింతల తన పరిశోధన ప్రాజెక్టులైన ఈపాజిటివ్ ల్యాబ్స్, అమరరాజా పరిశోధనా కేంద్రం, అమెరికాలో జెన్సర్ సంస్థ ద్వారా చేపట్టిన నియర్ జీరో కమర్షియల్ బిల్డింగ్ ప్రాజెక్టుల గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు. సదస్సులో ప్రధానంగా విద్య, ఆరోగ్యం, వాణిజ్య భవనాలు, నగర ప్రాంతాలు, వ్యూహాలు, భావనలు అనే అయిదు అంశాలపై చర్చలు జరిగాయి. వాతావరణ మార్పులను తట్టుకోగల నగర ప్రాంతాల అభివృద్ధి, భవనాల్లో ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించడం, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం, సుస్థిర రవాణా వ్యవస్థలు, తక్కువ కర్బన ఉద్గారాలు వెలువడే నిర్మాణ సామగ్రి వినియోగం వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి అయ్యర్, డాక్టర్ అమితవ సర్కార్, డాక్టర్ జన్మజయ్ గుప్తా, డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ ప్రశాంత్ వర్ధన్, డాక్టర్ ఫైజ్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ రాజీవ్ తదితరులు తమ పరిశోధన ప్రాజెక్టుల ఫలితాలను వివరించారు. విద్యార్థులు సైతం ఈ సదస్సుకు అనుబంధంగా తమ విద్యా సంబంధిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎస్‌పీఏ విజయవాడ డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎస్. వెంకట కృష్ణ కుమార్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని, సదస్సుకు హాజరైన అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



డీఎం నెఫ్రాలజీ విద్యార్థికి బంగారు పతకం..
డాక్టర్ ఎన్.అమ్మన్న రూ.10 లక్షల విరాళం

విజయవాడ, మహానగర్‌బ్యూరో



ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో డీఎం నెఫ్రాలజీ కోర్సులో ప్రతి సంవత్సరం యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థికి బంగారు పతకం అందించేందుకు డాక్టర్ ఎన్. అమ్మన్న రూ.10 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని 'డాక్టర్ అమ్మన్న-- ఏపీ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ గోల్డ్ మెడల్' పేరుతో అందించనున్నారు. ఈ మేరకు రూ.10 లక్షల చెక్కును విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ సాయి సుధీర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులను ప్రోత్సహించేందుకు డాక్టర్ అమ్మన్న అందించిన సహకారం అభినందనీయమని, భావితరాల వైద్యులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

పశ్చిమలో ఎంపీ కేశినేని చిన్ని ఎన్నికల ప్రచారం





విజయవాడ, మహానగర్

పశ్చిమ నియోజకవర్గంలోని 40వ డివిజన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బుద్ధా వెంకన్న, టీడీపీ-జనసేన మద్దతుతో బీజేపీ తరపున పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థి పగడాల వెంకట రామకృష్ణతో కలిసి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి పగడాల వెంకట రామకృష్ణకు మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీ కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్‌లోని స్థానిక సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని రామకృష్ణకు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రచారంలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమిలో వెల్లివిరిసిన ఐక్యత

అపోహలు దూరం చేసిన అభ్యర్థులు

దుష్ప్రచారానికి చెక్ పెట్టిన కూటమి నాయకులు

కూటమి ఐక్యతను చాటిచెప్పిన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు



చల్లపల్లి, మహానగర్:



మండలంలో అపోహలకు టీడీపీ నాయకులు తెరదించారు. లక్ష్మీపురం-3 సెగ్మెంటులో టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి రావెళ్ల ఉదయ్ కుమార్, జనసేన ఎంపీటీసీ అభ్యర్థి కొల్లూరి కరుణ శుక్రవారం సంయుక్త ప్రచారం చేశారు. కరుణకే తన సంపూర్ణ మద్దతు అని ఉదయ్ కుమార్ స్పష్టం చేశారు. తద్వారా టీడీపీ మద్దతు పేరుతో స్వతంత్ర అభ్యర్థి చేసిన ప్రచారానికి అడ్డుకట్ట వేశారు. టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు కూటమి పార్టీలు తెలుగుదేశం పార్టీ, బీజేపీల సంపూర్ణ మద్దతు జనసేన అభ్యర్థి కొల్లూరి కరుణకే అని స్పష్టం చేశారు. ఇతర ప్రచారాలు నమ్మవద్దని, లక్ష్మీపురం-3 సెగ్మెంటులో టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి రావెళ్ల ఉదయ్ కుమార్ కు సైకిల్ గుర్తుపై, జనసేన ఎంపీటీసీ అభ్యర్థి కొల్లూరి కరుణకు గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, మాజీ సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ మనుగడగా నిత్యావసరాలు


రాజకీయాల్లో ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రగిలేందుకు పెద్ద పెద్ద సమస్యలో లేదా సిద్ధాంతపరమైన విభేదాలో అవసరం లేదు. సగటు సామాన్యుడి రోజువారీ కిచెన్ బడ్జెట్ తలకిందులైతే చాలు! కడుపు నిండా తినే కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటినప్పుడు, ప్రజల్లో వ్యక్తమయ్యే ఆగ్రహం నేరుగా పాలకపక్షాల గ్రాఫ్‌ను వేగంగా పడదోస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిన ఎల్ నినో తీవ్రత వల్ల ఏర్పడిన అకాల వర్షాలు, పండగల రద్దీ, వాతావరణ మార్పుల ధాటికి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనూ నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ధరల మంట ప్రజావ్యతిరేకతగా మారకముందే అదుపుచేసేందుకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు రూ.కోట్ల ఆర్థిక భారాన్ని మోసేందుకు సిద్ధపడుతుండటం ఆసక్తికరమైన రాజకీయ సమీకరణగా మారింది.ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, పెరుగుతున్న ధరల నుంచి సామాన్యుడిని కాపాడేందుకు ప్రత్యేక కౌంటర్లు, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించింది. నెలకు సుమారు రూ. 100 కోట్ల వరకు అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, బహిరంగ మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకే నిత్యావసరాలను అందుబాటులోకి తెస్తోంది. రూ.100కే కిలో కందిపప్పు, రూ.125కే లీటర్ పామాయిల్, రూ.25కే గోధుమపిండి అందించడంతో పాటు, ధరణి బ్రాండ్ బియ్యాన్ని ప్రత్యేక వాహనాల ద్వారా అందుబాటులోకి తెస్తూ మార్కెట్ ధరలపై ఒత్తిడి పెంచి అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది.మరోవైపు తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల అసంతృప్తిని చల్లబరిచేందుకు ఏకంగా రేషన్ కార్డుదారులకు ప్రత్యేక నిత్యావసరాల కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేస్తోంది. కేవలం బియ్యం మాత్రమే కాకుండా, పప్పు దినుసులు, వంటనూనెలు, గోధుమపిండి, చక్కెర వంటి 6 రకాల నిత్యావసరాలతో కూడిన సబ్సిడీ కిట్లను అందించడం ద్వారా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పౌరసరఫరాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. బహిరంగ మార్కెట్లో ధరలను విచ్చలవిడిగా పెంచే వ్యాపారుల నిర్బంధ తనిఖీలతో పాటు, ప్రభుత్వం నేరుగా ఈ సబ్సిడీ కిట్లను ఇవ్వడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుకూలత తెచ్చుకోవాలని భావిస్తోంది.ఆర్థికంగా తీవ్ర లోటు, రుణభారంతో సతమతమవుతున్నప్పటికీ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకై ఇంత భారీగా నిధులు వెచ్చించడానికి ప్రధాన కారణం ఓటు బ్యాంకు ముప్పు! ఉచిత పథకాలు ఎంత అందజేసినా, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరిగితే సామాన్యుడి పాకెట్ మనీ ఖాళీ అయిపోతుంది. దీనివల్ల ప్రభుత్వాల సంక్షేమ పథకాల ఇంపాక్ట్ సున్నాగా మారి, హామీలు ఇచ్చారు కానీ పొట్ట నింపడం లేదు అనే నిరసన స్వరం గ్రామాల్లో బలంగా వినిపించే ప్రమాదం ఉందనేది పొలిటికల్ సర్వేల హెచ్చరిక. ఈ నిత్యావసరాల ధరల నియంత్రణ అంశం రెండు ప్రభుత్వాలకు సంజీవనిలా మారనుంది. బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతరం నిఘా ఉంచడం, లభ్యత కొరత రాకుండా ముందస్తుగా దిగుమతులు చేసుకోవడం ద్వారా ప్రజాసంతోషాన్ని కాపాడుకోవడమే ఏపీ, తెలంగాణ సీఎంల ప్రధాన అజెండా.జాతీయ, అంతర్జాతీయ వాతావరణ మార్పుల వల్ల ఏర్పడిన నిత్యావసరాల కొరతను కేవలం పరిపాలనా సమస్య గా చూడకుండా, 'రాజకీయ మనుగడ' సమస్యగా భావించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు భారాన్ని తమ భుజాన వేసుకోవడం రాజకీయంగా అత్యంత వ్యూహాత్మకమైన అడుగుగా భావించవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

యువ కెరటం జయకేతనం!



శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తర్వాత మరో దేశమైన సెర్బియాలో సైతం యువతరం తడాఖా చూపింది. ఆగ్నేయ యూరోప్‌లో డాన్యూబ్, సావా నదుల సంగమస్థలమైన దాని రాజధాని నగరం బెల్‌గ్రేడ్ సోమవారం లక్షలమంది జనంతో ఉప్పొంగిపోయింది. ఒక నాయకుడంటూ లేకుండా, నిర్దిష్టమైన విధివిధానాలు రూపొందించుకోకుండా విద్యార్థులు ఏకమై నెలకొల్పిన స్టూడెంట్ లిస్ట్ పార్టీ 53.3 శాతం ఓట్లతో, 140 స్థానాల్లో జయభేరి మోగించటం ఆ విజయోత్సవానికి కారణం. 250 స్థానాలున్న పార్లమెంటుకు పన్నెండేళ్ల క్రితం అధికారంలోకొచ్చిన ప్రస్తుత అధ్యక్షుడు అలెక్సాండర్ వూచిచ్ ఆ పక్కనున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఆదర్శంగా తీసుకుని రెండుసార్లు అధ్యక్షుడిగా పనిచేసి, మూడోసారికి కుదరదు గనుక ప్రధానిగా తిరిగొద్దామని ఎత్తుగడ వేశారు. కానీ తన పొరుగునున్న హంగేరీ అధ్యక్షుడు విక్టర్ ఒర్బాన్‌కు ఏమైందో గమనించుకోలేదు. తన మాదిరే ఎన్నికల సంఘం మొదలుకొని న్యాయవ్యవస్థ, మీడియా, పారిశ్రామికరంగం వరకూ అన్నిటినీ అధీనంలోకి తెచ్చుకుని తిరుగులేని అధికారం చలాయించిన ఒర్బాన్ పదహారేళ్ల అనంతరం మొన్న మే నెలలో పదవీచ్యుతుడయ్యారు. దాన్నుంచి వూచిచ్ ఏమీ నేర్చుకోలేదు సరిగదా... అవినీతి భూతాన్ని అదుపు చేద్దామన్న స్పృహ కూడా కొరవడింది. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల్లో యువతరం హింసామార్గానికి మళ్లింది. అధికార సౌధాలపై దాడులకు దిగింది. పాలకుల్ని తరిమికొట్టింది. కానీ సెర్బియా యువతరం ఇందుకు భిన్నం. ప్రభుత్వం ఎంత రెచ్చగొట్టినా శాంతియుత మార్గాన్ని వీడలేదు. అందుకే రెండేళ్లనుంచి ఉద్యమం నిలకడగా సాగింది. దాన్ని అణిచేయటానికి వూచిచ్ చేయని ప్రయత్నమంటూ లేదు. తుపాకుల ప్రయోగం మినహా చేయాల్సిందంతా చేశారు. రాత్రి వేళల్లో అరెస్టులు, లాఠీచార్జిలు, పెప్పర్ స్ప్రే ప్రయోగాలు, ఉద్యమవేదికల్ని హఠాత్తుగా నిషేధిత ప్రాంతాలుగా ప్రకటించటం వగైరాలన్నీ ఉపయోగించారు. మాఫియా ముఠాలను రంగంలోకి దించారు. చురుగ్గా పనిచేసే నేతల్ని బెదిరించటం, దౌర్జన్యానికి దిగటం, ప్రధాన నగరాల్లో ప్రభుత్వ భవనాల దరిదాపుల్లోకొచ్చే యువకుల్ని బెదర గొట్టడం, ఇళ్లకు వెళ్లి చంపేస్తామని బెదిరించటం ఈ ముఠాల పని. ఉద్యమ నేతలను విదేశీ శక్తుల కిరాయిమనుషులుగా అనుకూల మీడియా సాగించిన ప్రచారం... ఉద్యమ కారుల బంధుమిత్ర గణం ద్వారా జనానికి చేరే సమాచారం ముందు వీగిపోయింది. విద్యార్థులు స్టూడెంట్ లిస్ట్ నేతలుగా వెలిగిపోవాలనుకోలేదు. నిజానికి 250 మంది జాబితాలో ఒక్క విద్యార్థి కూడా లేదు. రైతుల్ని, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లను, నటుల్ని, ఒపేరా గాయకుల్ని, క్రీడాకారుల్ని, వైద్యరంగ నిపుణుల్ని అభ్యర్థులుగా ఎంపిక చేసు కున్నారు. సంప్రదాయ పద్ధతుల్లో పార్టీ నెలకొల్పాలా వద్దా అని ఊగిసలాడినా చివరకు వివిధ నగరాలు, పట్టణాల్లోని కూడళ్లలో తరచు చర్చావేదికలు నిర్వహిస్తూ వచ్చారు. అక్కడే విధానాలు ఖరారయ్యేవి. ఆ విధానాలే ఇప్పుడు విజయాన్నిచ్చాయి. అయితే వూచిచ్ ఇంత త్వరగా పదవినుంచి తప్పుకుంటారని వారనుకోలేదు. బహుశా ఇదే బెల్‌గ్రేడ్‌లో 1903లో తన పేరేగల రాజుపై సైన్యం తిరుగుబాటుచేసి ఆయన్ని కిటికీ నుంచి విసిరేయడం గుర్తొచ్చి ఉండాలి. సైన్యం బలంతో అధికారానికి అంటిపెట్టుకుంటే కష్టాలు చవిచూడాల్సి వస్తుందని వూచిచ్ సరిగానే అంచనా వేసుకున్నారు. ఇంతకూ ఓడింది బ్రెజిల్‌లో మాదిరే మితవాద, జాతీయవాద పక్షమైనా... నెగ్గిందెవరో చెప్పటం అంత సులభం కాదు. వారు ఉదారవాదులనీ, అమెరికా డీప్ స్టేట్ ఏజెంట్లనీ వూచిచ్ ప్రచారం చేశారు. అటు ట్రంప్‌కు సైతం అలాంటి ఆశ ఉంది. బెల్‌గ్రేడ్‌లో ట్రంప్ టవర్‌కు వూచిచ్ అనుమతించకపోవడం ఆయనకు ఆగ్రహం కలిగించింది. కానీ స్టూడెంట్ లిస్ట్ అంత తేలిగ్గా అమెరికాను అక్కున చేర్చుకునే రకం కాదు. వారు మౌలికంగా ప్రజాస్వామికవాదులు. జాతీయవాదం తమలో ఏం తక్కువలేదని ఉద్యమ సందర్భంలో చాటారు. యూరోప్ యూనియన్(ఈయూ)లో చేరతామంటూనే సెర్బియా రష్యా వైపు మొగ్గడం ఆ సంస్థకు నచ్చలేదు. స్టూడెంట్ లిస్ట్ పార్టీకి ఈయూపై ఆసక్తే లేదు. మొత్తానికి నిలకడగా, సూత్రబద్ధంగా పోరాడి సాధించిన విజయం పాలనలో ఎన్నెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

డీఏ బకాయిలు.. పెన్షన్‌కు ముప్పు



కరువు భత్యం అంటే ప్రభుత్వం ఉద్యోగికి అదనంగా ఇస్తున్న డబ్బు కాదు. ధరలు పెరిగినప్పుడు వేతనం కొనుగోలు శక్తి తగ్గకుండా కొంతమేర భర్తీ చేయాల్సిన హక్కు. అందుకే డీఏ ఉత్తర్వు వచ్చిన రోజు ఉద్యోగులు దాన్ని కొత్త ప్రయోజనంగా చూడరు. తనకు రావాల్సిన డబ్బు ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తారు. ఆ ఎదురుచూపు నెలలుగా, ఏండ్లుగా సాగితే అది కేవలం నగదు కొరతగా మిగలదు. ముఖ్యంగా సీపీఎస్ ఉద్యోగికి ప్రతి ఆలస్యమూ అతని రిటైర్మెంట్ భద్రతపై కూడా ప్రభావం చూపుతుంది. ఉద్యోగం చేస్తున్న రోజుల్లో జీతం కనిపిస్తుంది. రేపటి పెన్షన్ కనిపించదు. కానీ ఆ కనిపించని భవిష్యత్తు కోసం ఈరోజే డబ్బు జమ కావాలి.

సీపీఎస్ ఉద్యోగి పరిస్థితి సున్నితమైంది. జీతం నుంచి ప్రతి నెలా చందా మినహాయించి పర్మినెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్ (పీఆర్ఏఎన్) ఖాతాలో జమ చేస్తారు. ఆ డబ్బు మార్కెట్ ఆధారిత పెట్టుబడుల్లోకి వెళ్తుంది మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదు. పెరుగుతుంది, పడిపోతుంది. అందుకే సకాలంలో చందా జమ కావడం ఒక రకంగా క్రమబద్ధమైన పెట్టుబడి విధానంలా పనిచేస్తుంది. మార్కెట్ పడినప్పుడు అదే మొత్తంతో ఎక్కువ యూనిట్లు రావచ్చు. పెరిగినప్పుడు తక్కువ యూనిట్లు రావచ్చు. ఈ ఒడిదొడుకుల మధ్య క్రమంగా పెట్టుబడి కొనసాగడమే దీర్ఘకాలంలో దాని బలం. కానీ ప్రభుత్వం ఉద్యోగికి రావాల్సిన మొత్తాన్ని నెలల తరబడి ఆలస్యం చేసి, మార్కెట్ పరిస్థితులు మారిన తర్వాత జమ చేస్తే..ఆ పెట్టుబడికి దక్కాల్సిన సమయాన్ని మాత్రమే కాదు, ఆ సమయంలో లభించే అవకాశాన్ని కూడా ఉద్యోగి కోల్పోవచ్చు. ఒక చిన్న ఉదాహరణ ఈ నష్టాన్ని అర్థం చేసుకునేలా చేస్తుంది. రిటైర్మెంట్ ఖాతాలో రూ.50 వేలు సకాలంలో జమై, సగటున 8 శాతం వార్షిక రాబడి వచ్చిందని అనుకుంటే..20 ఏండ్లలో అది సుమారు రూ.2.33 లక్షలు అవుతుంది. అదే రూ.50 వేలు మూడేండ్లు ఆలస్యంగా జమైతే పెట్టుబడి కాలం 17 ఏండ్లకు తగ్గి సుమారు రూ.1.85 లక్షలే అవుతుంది. అంటే దాదాపు రూ.48 వేల తేడా. ఇది నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్)లో హామీ ఇచ్చిన రాబడి కాదు. కేవలం ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి తీసుకున్న ఉదాహరణ మాత్రమే. ఆలస్యమైన డబ్బు తర్వాత జమ చేయవచ్చు..కోల్పోయిన పెట్టుబడి సమయాన్ని మాత్రం తిరిగి జమ చేయలేం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఎన్‌పీఎస్‌పై కంప్ట్రోలర్ అండ్ ఆడిటింగ్ జనరల్ (కాగ్), చందాలు సకాలంలో జమ కాకపోవడం వల్ల పెన్షన్ పొదుపుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాన్ని గుర్తించింది. ఉద్యోగి చందా ఆలస్యంగా పెట్టుబడిగా మారితే, ఆ మొత్తానికి దక్కాల్సిన పెట్టుబడి కాలం తగ్గుతుంది. అంటే చందా ఆలస్యం అనేది కేవలం లెక్కల్లో ఒక తేదీ మారడం కాదు.

రిటైర్మెంట్ నిధి పెరిగే అవకాశాన్నే తగ్గించడం. అందుకే చందాలు ఆలస్యమైతే ఉద్యోగికి నష్టం కలుగకుండా పరిహారం, వడ్డీ, బాధ్యుల జవాబుదారీతనం వంటి అంశాలను కేంద్ర నిబంధనలు కూడా ప్రస్తావించాయి. అయితే కరువు భత్యం (డీఏ) బకాయిల విషయంలోనూ ఇదే సూత్రాన్ని వర్తింపజేయాల్సిన అవసరం ఉన్నది. ఇక్కడే అసలు బాధ మొదలవుతుంది. ఇరవై, ముప్పై ఏండ్లు ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగులు రిటైర్ అయ్యే నాటికి తన జీవితానికి ఒక భరోసా ఉంటుందని ఆశిస్తారు. కానీ సీపీఎస్‌లో రిటైర్మెంట్ తర్వాత వచ్చే ఆదాయం ఎంత ఉంటుందన్నది ముందుగానే కచ్చితంగా చెప్పలేం. ఇప్పటికే కొందరు రిటైర్డ్ ఉద్యోగులు తమకు నెలకు నాలుగు, ఐదు వేల రూపాయల స్థాయిలోనే పెన్షన్ వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరి పరిస్థితి ఒకేలా ఉండకపోయినా, ఈ అనుభవం ఒక పెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నది. ప్రభుత్వానికి ఇరవై, ముప్పై ఏండ్లు సేవ చేసిన తర్వాత కూడా వృద్ధాప్యంలో ఆర్థిక భద్రతపై ఇంత అనిశ్చితి ఉంటే, ఉద్యోగికి తన భవిష్యత్తుపై భరోసా ఎలా ఉంటుంది? ప్రభుత్వం కూడా ఒక విషయాన్ని గుర్తించాలి. ఆర్థిక భారం తగ్గించుకోవడానికి డీఏ బకాయిలను విడతల్లో చెల్లించడం ఒక పరిపాలనా నిర్ణయం కావచ్చు. కానీ రిటైర్మెంట్ ఖాతాకు వెళ్లాల్సిన ఉద్యోగి, ప్రభుత్వ చందాలను మాత్రం ఆ విడతల కోసం ఆపకూడదు. డీఏ బకాయి విడుదలైన వెంటనే ఉద్యోగి వాటాతోపాటు ప్రభుత్వ వాటాను కూడా పీఆర్ఏఎన్ ఖాతాలో జమ చేయాలి. ప్రతి నెలా సాధారణ చందా కూడా నిర్ణీత గడువులో జమయ్యేలా ఆటోమేటిక్ వ్యవస్థ ఉండాలి. ఉద్యో గి తన డబ్బు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదు. అతని ఖాతాలో డబ్బు ఎప్పుడు జమైందో, ఎంత జమైందో స్పష్టంగా కనిపించేలా వ్యవస్థ ఉండాలి. ఉద్యోగి భవిష్యత్తు భద్రతకు సంబంధించిన డబ్బును 'తర్వాత చూద్దాం' అనే ఖాతాలో పెట్టలేం. ఒక డీఏలోని రూ.50 వేల రిటైర్మెంట్ భాగం మూడేండ్లు ఆలస్యమైతే పైన తెలిపిన ఉదాహరణ లెక్క ప్రకారం దాని భవిష్యత్తు విలువలో దాదాపు రూ.48 వేల తేడా కనిపిస్తున్నది. ఇంకా చెల్లించాల్సిన డీఏ బకాయిలు, భవిష్యత్తులో ఆలస్యమయ్యే చందాలు కూడా ఇదే విధంగా ప్రభావితం చేస్తే.. నష్టం ఒక్క ఉద్యోగికి మాత్రమే పరిమితం కాదు. ప్రజలకు సేవ చేయాల్సిన వ్యక్తి తన ఉద్యోగం గురించి, వృద్ధాప్యం గురించి ఆందోళన పడుతూ పనిచేయాల్సిన పరిస్థితి ఏ వ్యవస్థకూ మంచిది కాదు. ఉద్యోగి భవిష్యత్తుపై నమ్మకం కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతే. డీఏ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారనేదే కాదు..సీపీఎస్ ఉద్యోగికి రావాల్సిన మొత్తాన్ని ఎప్పుడు పీఆర్ఏఎన్ ఖాతాలో జమ చేస్తారన్నదీ ముఖ్యమే. 2030 ఏండ్లు ప్రభుత్వానికి సేవ చేసిన తర్వాత వృద్ధాప్యంలో భరోసా కోసం ఎదురుచూసే పరిస్థితి రాకూడదు. ఉద్యోగి జీవితమంతా చెల్లించిన చందాలు, రావాల్సిన బకాయిలు చివరికి అతని వృద్ధాప్యానికి అండగా నిలవాలి. డబ్బు ఆలస్యంగా ఇవ్వొచ్చు.. కానీ ఆ డబ్బు పెరగాల్సిన కాలాన్ని మళ్లీ ఇవ్వలేం.

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ దుర్ఘటన విషాదాంతంగా ముగిసింది. బద్రీనాథ్ నుంచి సహస్రధార వెళుతున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్‌తో సహా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త అందిన వెంటనే ఉత్తరాఖండ్ పోలీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆర్మీ బృందాలు సంయుక్తంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హిమాన్షు సభర్వాల్ (ఢిల్లీ) కాగా, ప్రయాణికులను ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె, హెచ్.ఎస్. నటరాజాగా గుర్తించారు. వీరంతా కర్ణాటకకు చెందినవారని పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలం నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు ధ్రువీకరించారు. మృతదేహాలను రోడ్డు మార్గం ఉన్న ప్రాంతానికి తరలించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.



రెండు నిమిషాల్లోనే తెగిన సంబంధాలు

చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వార్ వెల్లడించిన వివరాల ప్రకారం, "ట్రాన్స్ భారత్ ఏవియేషన్" సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1.12 గంటలకు బద్రీనాథ్ సివిల్ హెలిప్యాడ్ నుంచి బయలుదేరింది. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోనే, మధ్యాహ్నం 1.14 గంటల సమయంలో జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ గాల్లో ఉండగానే అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడం చూశామని సమీప ప్రాంతాల్లోని స్థానికులు తెలిపారని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖజణూా) కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో పాటు, ట్రాకింగ్ సిస్టమ్ నుంచి కూడా అది అదృశ్యమైనట్లు తెలిపింది.

సంస్థ సేవలు నిలిపివేత

ఈ దుర్ఘటన నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన అన్ని హెలికాప్టర్ల సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యూసీడీఏ ప్రకటించింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలపై ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత హరీశ్ రావత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది చాలా బాధాకరమైన విషయం. రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలను సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది. వరుసగా ఇలాంటి సంఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తగిన మార్పులు చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

యూపీ నుంచి బెంగాల్ వరకు పేదరికంభారతదేశంలో తీవ్ర పేదరికం 12 ఏళ్ల కాలంలో అత్యంత వేగంగా క్షీణించిందని వరల్డ్ బ్యాంక్ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2011 సంవత్సరంలో ఏకంగా దేశ జనాభాలో 27.1 శాతంగా ఉన్న తీవ్ర పేదరికం రేటు, 2023 నాటికి 2.6 శాతానికి పడిపోయిందని స్పష్టం చేసింది. ఈ కాలంలో భారతదేశం సుమారు 496 మిలియన్ల మంది ప్రజలను (49.6 కోట్లు) విజయవంతంగా పేదరికం నుంచి బయటపడేసిందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. 'ఇండియా పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్: అక్టోబర్ 2026' పేరిట విడుదలైన ఈ రిపోర్ట్ ప్రకారం- ఈ పేదరికం అంచనాలను 2021 కొనుగోలు-శక్తి- సమతుల్యత (ప్లూా- పర్చేజింగ్, పవర్, పారిటీ) ఆధారంగా లెక్కించారు. వరల్డ్ బ్యాంక్ ఈ నివేదికలో పేదరికాన్ని అంచనా వేయడానికి రోజుకు 4.20 డాలర్ల ఆదాయాన్ని దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక పరిమితిగా, రోజుకు 3 అమెరికన్ డాలర్లను తీవ్ర పేదరిక ప్రమాణంగా తీసుకొని ఈ గణాంకాలను వెల్లడించింది.

2011-2023 మధ్య కాలంలో రోజుకు 4.20 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న జనాభా వాటా 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గింది. ఈ మార్పుతో సుమారు 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ప్రపంచ బ్యాంక్ నివేదిక పేర్కొంది. అదే సమయంలో రోజుకు 3 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవించే తీవ్ర పేదరికం రేటు- 27.1 శాతం నుంచి 2.6 శాతానికి పడిపోయింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పేదరికాన్ని తగ్గించిన దేశాల్లో భారత్ కూడా ఒకటని వరల్డ్ బ్యాంక్ అభిప్రాయపడింది. గత దశాబ్ద కాలంలో భారత్- పేదరికాన్ని తగ్గించడంలో అద్భుతమైన పురోగతిని సాధించిందని పేర్కొంది. పేదరికం తగ్గినా ఆదాయ అసమానతలు మాత్రం కొనసాగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఇక్కడ ఎక్కువగా సంపాదించే వారు, తక్కువగా సంపాదించే వారి ఆదాయం మధ్య భారీ వ్యత్యాసం ఉందని స్పష్టం చేసింది.

పేదరికం తగ్గడానికి కారణాలివే!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్‌పై ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశంలో పేదరికం తగ్గడానికి కారణాల్ని కూడా వరల్డ్ బ్యాంక్ ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. వినియోగ వ్యయం



పెరగడం, మెరుగైన ఉపాధి అవకాశాలు ముఖ్యంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెరగడం, ఆహార సబ్సిడీలతో పాటు ఇతర సామాజిక సంక్షేమ పథకాలు విస్తరించడం వంటివి పేదరికం తగ్గడానికి దోహదపడ్డాయని ప్రపంచ బ్యాంక్ గుర్తించినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన విధానపరమైన నిర్ణయాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కారణంగానే ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని, తీర్పును గెల్చుకుంటోందని ఆమె అన్నారు. ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం, కుటుంబ ఆదాయాల్ని బలోపేతం చేయడం, ప్రజా సేవల పంపిణీ ద్వారా పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పుకొచ్చారు. రాబోయే సంవత్సరాల్లోనూ భారతదేశంలో పేదరికం తగ్గే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. రోజుకు 4.20 డాలర్ల ఆదాయ పరిమితి ప్రకారం 2026లో పేదరికం రేటు 14.2 శాతం నుంచి, 2028 నాటికి 12.1 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. అయితే ఇది ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా రూపొందించిన ప్రాథమిక అంచనాలేనని, ఉపాధి, ఆర్థిక గణాంకాల్లో మార్పులు వచ్చినప్పుడు దానికి అనుగుణంగా ఇది మారొచ్చని తెలిపింది.

గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి అయినా!


గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవన ప్రమాణాలు ఇటీవలి కాలంలో మెరుగుపడ్డాయని ప్రపంచ బ్యాంక్ నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం వేగంగా తగ్గడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికీ పేద కుటుంబాల్లో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నారని నివేదిక తెలిపింది. ప్రధానంగా అక్కడ ఉత్పాదకత తక్కువగా ఉండటం, వ్యవసాయం కాకుండా ఇతర మెరుగైన ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యలు అని వివరించింది. దేశంలో పేద జనాభాలో దాదాపు 57 శాతం మంది ఉత్తర్ ప్రదేశ్ నుంచి బెంగాల్ వరకు విస్తరించిన రాష్ట్రాల్లోనే ఉన్నారని రిపోర్ట్ తెలిపింది. దేశవ్యాప్తంగా పేదరికాన్ని మరింత తగ్గించాలంటే ఈ రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం కీలకం అని సూచించింది.

యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు.

మమ్మల్ని ఎవరూ కదిలించలేరు!

ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. "యూపీ లో బీజేపీ ప్రభుత్వం అంగదుడి పాదం (కదిలించలేనిది) లాంటిది. దీనిని ఎవరూ కదిలించలేరు. బీజేపీ మళ్లీ యూపీలో ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు" అని పేర్కొన్నారు. మరోవైపు సమాజ్?వాదీ పార్టీ ఇకపై యూపీలో అధికారంలోకి రాదని అమిత్ షా అన్నారు. "అఖిలేశ్ బాబూ, గుర్తుంచుకోండి. వచ్చే 30 ఏళ్ల వరకు మీ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రజలు మీ మూడో తరానికి కూడా క్షమించరు" అని అన్నారు. ఈ సందర్భంగా 1990 అక్టోబర్ 30న అయోధ్యలో కరసేవకులపై పోలీసులు జరిపిన కాల్పులను అమిత్ షా ప్రస్తావించారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం పోరాడుతున్న కరసేవకులపై సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని ఆయన గుర్తు చేశారు. "నేను (సమాజ్‌వాదీ పార్టీ) వారిని అడగాలని అనుకుంటున్నాను. ఏ ప్రాతిపదికన మీరు ప్రభుత్వం ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారు మీరు రామభక్తులపై కాల్పులకు ఆదేశించారు. కానీ మేము రామమందిరాన్ని నిర్మించాం" అని పేర్కొన్నారు.



ఓటు చోరీపై ఏమన్నారంటే?

మరోవైపు విపక్షాలు చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలపై కూడా అమిత్ షా మండిపడ్డారు. వారిని మ్యాచ్ ఓడిపోయిన తర్వాత అంపైర్?ను నిందించే జట్టుతో పోల్చారు. "మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, వాళ్లు అంపైర్‌ను నిందిస్తున్నారు. ఓట్ చోరీ జరిగిందని ఆరోపిస్తున్నారు. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చకు బీజేపీ సిద్ధంగా ఉంది. ఈ రోజే వచ్చి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోనివ్వండి. మేము ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సిద్ధంగాఉన్నాం. పార్లమెంట్‌లో చర్చ జరగనివ్వండి" అని అన్నారు.

కాగా, ఈ రోజు ఉత్తరప్రదేశ్‌లోని డాక్టర్ రామ్? మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని అమిత్ షా ప్రారంభించారు. తమ పార్టీ సిద్ధాంతకర్తలైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్? మౌర్య, బ్రజేశ్ పాఠక్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పౌరస్మృతిపై చర్చ

ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూసీసీని అమలు చేయాలని పలు రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలు పిలుపునిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కూడా యూసీసీ అమలు గురించి మాట్లాడడం గమనార్హం. ఇటీవల అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ దేశవ్యాప్తంగా యూసీసీ అమలు చేయాలని పిలుపునిచ్చారు. యూసీసీ లేకపోవడం వల్ల ఎక్కువగా నష్టపోతున్న వారిలో ముస్లిం మహిళలు ఉన్నారని ఆయన అన్నారు. బహుభార్యత్వం లాంటి సమస్యలను పరిష్కరించడానికి ఉమ్మడి పౌరస్మృతి అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అసోంలో ఇప్పటికే యూసీసీని నోటిఫై చేశామని ఆయన గుర్తు చేశారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ కూడా యూసీసీ ప్రస్తుతం చాలా అవసరమని వ్యాఖ్యానించారు. చట్టంలో ఏకరూపత తీసుకురావడానికి కేంద్ర పౌరస్మృతి ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఇటీవల మాట్లాడుతూ, ఉత్తరాఖండ్, గుజరాత్‌ల తరహాలో తమ ప్రభుత్వం 6నెలల్లోగా లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు ప్రవేశపెట్టి, రాష్ట్రంలో యూసీసీని అమలు చేస్తామని ప్రకటించారు. అంతేకాదు బంగాల్? కోసం ఏకరూప పౌరస్మృతి ముసాయిదాను పరిశీలించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? రంజనా ప్రకాశ్ దేశాయ్? నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. బంగాల్ సర్కార్? ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, యూసీసీ ద్వారా వివాహం, విడాకులు, వారసత్వం, దత్తతకు సంబంధించిన విషయాల్లో అన్ని వర్గాల వారికి సమానంగా పౌరచట్టాలను వర్తింపజేస్తారు.

జనవరి 25 నుంచి జనగణన

భారతదేశ వ్యాప్తంగా 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనగణన మొదలవుతుందని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అయితే ఎన్నికలు జరిగే ఉత్తరప్రదేశ్, మణిపుర్, గోవా, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో జనగణన ఉండదని స్పష్టం చేసింది. అలాగే మంచు కురిసే జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్‌లోనూ జనగణన ఉందని పేర్కొంది. భారత రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీఐ), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణ్ జారీ చేసిన ప్రకారం, జనాభా గణనకు రిఫరెన్స్ తేదీగా 2027 మార్చి 1 అర్ధరాత్రి 12 గంటలుగా నిర్ణయించారు. ఆర్‌జీఐ ప్రకారం, జనగణన ప్రక్రియలో భాగంగా 2027 మార్చి 1 నుంచి మార్చి 5 వరకు 'సవరణ దశ' (రివిజినల్ రౌండ్) ఉంటుంది. ఇంటింటికీ తిరిగి జనాభాను లెక్కించే ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు, అంటే 2027 జనవరి 10 నుంచి జనవరి 24 వరకు ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే (సెల్ఫ్-ఎన్యూమరేషన్) అవకాశం కల్పిస్తారు.

రెండు దశల్లో గణన

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత జరుగుతున్న 8వ జనగణన ఇది. దీనిని రెండు దశల్లో నిర్వహిస్తారు. మొదటిది గృహాల జాబితా తయారీ, గృహ గణన, రెండోది జనాభా లెక్కింపు. ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగాల్సిన ఈ ప్రక్రియ ఈసారి కాస్త లేటయ్యింది. వాస్తవానికి జగగణన 2021లోనే జరగాల్సి ఉండగా, కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఈ భారీ జనాభా గణన ప్రక్రియ కోసం కేంద్ర మంత్రివర్గం రూ.11,718 కోట్లు కేటాయించింది. వాస్తవానికి, గతంలోనే మణిపూర్‌లో 2027 జనాభా గణనకు సంబంధించి గృహాల జాబితా తయారీ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు =+× జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా గణన జరిగింది. అప్పుడు దేశ జనాభా 121 కోట్లుగా నమోదైంది; ఇందులో 62.32 కోట్ల మంది పురుషులు, 58.75 కోట్ల మంది మహిళలు ఉన్నారు. ఆ సమయంలో దేశంలో 24.95 కోట్ల కుటుంబాలు ఉన్నాయి

ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

దేశానికి అన్నదాతలే మూల స్తంభాలని, తన చివరి శ్వాస వరకు ప్రజా సేవలో పునరంకితమవుతానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన గుజరాత్‌లోని బనాస్కాంత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా 'భారత్ బోవైన్ బ్రీడింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్'ను ప్రధాని ప్రారంభించారు. దీంతో పాటు రూ.14,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడారు. 'నా జీవితంలో చివరి క్షణం వరకు ప్రజల సేవలోనే నిమగ్నమై ఉంటాను. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికి, కుటుంబంలోని ఏ తరంలోనూ కనీసం పంచాయతీ సర్పంచ్‌గా కూడా ఎవరూ పనిచేయని నేపథ్యం ఉన్న నాకు, మీరు మొదట గుజరాత్‌కు, ఆ తదనంతరం భారతావనికి సేవ చేసే గొప్ప బాధ్యతను, అవకాశాన్ని అప్పగించారు. నేను సాధించిన ప్రతి విజయానికి, పొందిన ప్రతి పురోగతికి మూలం దేశ ప్రజలే. ఈ దేశ ప్రజల రుణం నేను ఎప్పటికీ తీర్చుకోలేను. జీవితాంతం వారికి రుణపడి ఉంటాను' అని మోదీ అన్నారు.

విపత్తుల వేళ దుష్ప్రచారం

పశ్చిమాసియాలో తలెత్తిన ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల వేళ ప్రతిపక్షాలు అనుసరిస్తున్న వైఖరిపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఏదైనా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఆనందించే మనస్తత్వం ఉన్న కొందరు వ్యక్తులు మన మధ్యే ఉన్నారని మోదీ విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం తలెత్తిన సమయంలో దేశంలో తీవ్రస్థాయిలో ఎరువుల కొరత ఏర్పడుతుందని, వంటగ్యాస్ సరఫరా నిలిచిపోతుందంటూ కావాలని పుకార్లు సృష్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే ఏకైక లక్ష్యంగా ఈ అసత్య ప్రచారాలు చేశారని దుయ్యబట్టారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు ఆకాశాన్నంటినప్పటికీ, ఆ ధరల భారాన్ని భారతీయ రైతులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం ఆ భారాన్ని భరించిందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా ఎరువులు, గ్యాస్ కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. "దేశంలోని ప్రతి రైతు, యువకుడు, ఆడబిడ్డ 'వికసిత భారత్' నిర్మాణ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. కానీ దురదృష్టవశాత్తూ ఇది కొందరికి నచ్చటం లేదు. దేశం కష్టాల్లో ఉంటే చూడాలనుకునే వాళ్లు దేశంపైకి ఏదైనా ఆపద వస్తే వారికి ఎంతో ఆనందం. ఇరాన్, గల్ఫ్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధమే దీనికి తాజా ఉదాహరణ. ఈ యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సమైక్యంగా సన్నద్ధమవుతుంటే.. వీళ్లు మాత్రం వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారు. కావాలనే తప్పుడు ప్రచారాలు సృష్టించారు. రైతులకు ఎరువులు దొరకవని భయపెట్టారు. కృత్రిమంగా క్యూలైన్లు సృష్టించి వాతావరణాన్ని చెడగొట్టారు. ఇకపై గ్యాస్ సిలిండర్లు దొరకవని మహిళలను భయపెట్టారు. దేశంలో అశాంతి, గందరగోళం సృష్టించడమే వారి లక్ష్యం"

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రధాని పునరుద్ఘాటించారు. దేశంలోని చిన్న, సన్నకారు రైతులకు ఆసరాగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 'పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి' పథకం ద్వారా రూ. 4.5 లక్షల కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసిందని వివరించారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్తేజం అందిస్తున్నామని తెలిపారు. బనాస్కాంత జిల్లా వ్యవసాయ, సహకార రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రధాని ప్రత్యేకంగా మోదీ కొనియాడారు. ఇక్కడి రైతుల శ్రమ, పట్టుదల దేశానికే ఆదర్శమని చెప్పారు. బనాస్కాంత ప్రాంతంలో పండే బంగాళాదుంపలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. ఇక్కడి రైతు వద్దకు వచ్చి 'మేము బంగాళాదుంపల నుంచి బంగారం తయారు చేసి ఇస్తాం' అని చెప్పే ధైర్యం ఎవరూ చేయలేరన్నారు. ఎందుకంటే, తమ కష్టంతో బంగాళాదుంపల ద్వారా బంగారాన్ని ఎలా పండించాలో ఇక్కడి రైతులకు బాగా తెలుసని చెప్పారు.

కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై సుప్రీం కీలక నిర్ణయం

కృష్ణా- గోదావరి (కేజీ) బేసిన్ గ్యాస్ వివాదానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇతరుల మధ్య ఉన్న కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్‌ను ఏకైక మధ్యవర్తిగా నియమించింది. ఈ మధ్యవర్తిత్వానికి అన్ని పక్షాలు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చాయని వెల్లడించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఇతర న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎమ్. పంచోలిలతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ నియామకాన్ని ప్రకటించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ముందుకు కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు కేసు విచారణకు వచ్చింది. ఈ వివాదానికి సంబంధించి అన్ని పక్షాలు ఒక ఆచరణాత్మక పరిష్కారాన్ని కనుగొనలేకపోయాయన్న సమాచారం ధర్మాసనం దృష్టికి చేరింది. ఈ కేసులో రిలయన్స్ ఇండస్ట్రీస్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. 'ఈ వివాదాన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకోగలమేమో చూద్దాం. ఈ కేసులో మీరు (సుప్రీంకోర్టునుద్దేశించి) ఎవరిని మధ్యవర్తిగా నియమించాలనుకుంటే వారిని నియమించండి' అని సిబల్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందించింది. కేజీ బేసిన్ వివాదానికి సంబంధించి మధ్యవర్తిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ పేరును ప్రతిపాదించింది. ఆమెకు ఉన్న కమర్షియల్ లిటిగేషన్ బ్యాక్‌గ్రౌండ్, పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాలు పరిష్కారం కోసం ప్రయత్నించాలని పిలుపునిచ్చింది. అలాగే ఇరుపక్షాలు సూచించిన ఇద్దరు నిపుణుల సహాయాన్ని తీసుకోవాలని మధ్యవర్తిని కోరతామని పేర్కొంది.

'వివాద పరిష్కారంలో మధ్యవర్తికి పూర్తిగా సహకరిస్తాం'

మరోవైపు, కేజీ బేసిన్ వివాదంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. తాము మధ్యవర్తికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇరు పక్షాలు మధ్యవర్తి ముందు తమ ప్రజెంటేషన్ ఇవ్వొచ్చని అన్నారు. మధ్యవర్తి ముందు పక్షాలు తమ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా కొంత సమయం కేటాయించాలని ధర్మాసనాన్ని కోరారు.

గుండె ఆరోగ్యం.. మన చేతుల్లోనే!

చిన్న మార్పులు.. పెద్ద ప్రయోజనం

నిరంతర జాగ్రత్తతో గుండె జబ్బులను నివారించవచ్చు



గుండె మన శరీరానికి జీపం. కానీ నేటి జీవనవైలిలో ఆనారోగ్యపు అలవాట్లు, ఒత్తడి, మధుమేపాం, రక్తపోటు పంటి సమస్యలు గుండె జబ్బులకు కారణవమతన్యాయ. కాబట్టి ఇప్పటినుంచే జాగ్రత్త పపంచుడం ఎంలో అవసరం. ఆరోగ్యకరమైన ఆపోరం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తడి నియంత్రణతో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

గమనించాల్సిన లక్షణాలు

- ఛాతిలో నొప్పి లేదా ఒత్తడి
- శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది
- తల తిరగడం
- అలసట, బలహీనత
- గుండె వేగం ఆసాధారణంగా మారడం

> "గుండె జబ్బులు ఒక్కరోజులో రావు. ఇవి మన ఆలవాట్ల ఫలితం. కాబట్టి, ఆరోగ్యకరమైన జీవనవైలి ఆలవాటు చేసుకోవడం ద్వారా వాటిని నివారించవచ్చు.
> – వైద్య నిపుణుల సూచన

గుండె ఆరోగ్యానికి 8 చిట్కాలు

- సమతుల్యా ఆపోరం తీసుకోవాలి (పండ్లు, కూరగాయలు, తక్కువ సూవె)
- రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి
- ధూబపానం, మద్యం మానుకోవాలి
- బరువును నియంత్రించాలి
- ఒత్తడిని తగ్గించుకోవాలి
- రక్తపోటు, షుగర్‌ను నియమితంగా పరిక్షించుకోవాలి
- 7-8 గంటల నిద్ర తప్పనిసరి
- నియమితంగా ఆరోగ్య పరిక్షలు చేయంచుకోవాలి

రోగనిరోధక శక్తిని పెంచుకోవడం ఎలా?

సరైన ఆపోరం.. శక్తివంతమైన రక్షణ

జలుబు, దర్శు, వైరస్ ఇన్ఫెక్షన్సు పంటి రోగాల నుంది మనల్ని కాపాదేది రోగనిరోధక శక్తి. శక శక్తి బలంగా ఉండాలంటే పోషకాపారం, తగ్గిన నిద్ర, వ్యాయామం అవసరం. ముఖ్యంగా విటమన్ C, D, బింన్, ప్రాటీన్లు అధికంగా ఉండే ఆపారాన్ని తీసుకోవాలి.



రోగనిరోధక శక్తికి మేలు చేసే ఆపారాలు

- ✓ నిమ్మకాయ, కమల, ద్రాక్ష, ఆమ్లా
- ✓ పచ్చ కూరగాయలు
- ✓ వెల్లుల్లి, అల్లం
- ✓ పప్పులు, గింజలు
- ✓ పాలు, పెరుగు
- ✓ తగినంత నీరు

జలుబు, దగ్గు నుండి రక్షణకు చిట్కాలు



- చల్లని పదార్థాలు తగ్గించాలి
- వేడి నీరు తాగాలి
- గోరువెచ్చని ఆపది పీల్చాలి
- తగినంత విశ్రాంతి తీసుకోవాలి
- డాక్టర్ సూచించిన మందులు మాత్రతి వాడాలి

మధుమేపాం – మందమ్లే జాగ్రత్తలే మేలు

లక్షణాలు గుర్తించండి.. జీవనన్లైలిని మార్చుకోండి



మధుమేపాం నేడు యువతలో కూడా పెరుగుతోంం. తీనిని నియంత్రించకపోతే గుండె, కడ్నీలు, కంటి సమస్యలకు చారి తీస్తుంది. క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షలు చేయంచుకోవడం చాలా ముఖ్యం.

జాగ్రత్తలు

- చక్కర, మిఠాయలను తగ్గించండి
- నియమిత వ్యాయామం చేయండి
- బరువును నియంత్రించండి
- రక్తంలో చక్కర ష్టాయని తనబీ చేయండి

వేసవలో నీరు.. ఆరోగ్యనికి ఆమ్యతం

తగినంత నీరు తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు

వేసవలో శరీరంలో నీటి శాతం తగ్గ్యతుంది. దీష్టాద్దేష్టన వలస అలసట, తల తిరగడం, వేడి వేగం పంటి సమస్యలు పస్తాయ. కాబట్ట్ రోజుకు కషీసం 8-10 గ్లాసుల నీరు తాగాలి.

నీరు తాగడం వల్ల

- శరీర ఉష్టోగ్తత నియంత్రణలో ఉంటుంది
- జీర్లక్రయ మెదుగుపడుతుంది
- ష్కక్వల పనితీరు కాపాడ్తుతుంది
- చర్వం ఆరోగ్యంగా ఉంటుంది



బిజినెస్

మార్కెట్లో జోరుగా బియ్యం ధరలు



ప్రపంచ ఆహార ధాన్యాల మార్కెట్లో బియ్యం ధరలు ఊపందుకున్నాయి. అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతుండటం, సరఫరాలో నెలకొన్న అనిశ్చితి వల్ల ప్రపంచ మార్కెట్లో బియ్యం ధరలు హెచ్చవుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచంలోనే అగ్రగామి బియ్యం ఎగుమతి దేశమైన భారత్‌లో ధరలు నిలకడగా కొనసాగుతుండగా, మరో ప్రధాన ఎగుమతిదారు వియత్నాంలో ధరలు గత రెండేళ్ల గరిష్ట స్థాయికి సమీపంలో ట్రేడవుతుండటం గమనార్హం.

ధరల పెరుగుదలకు కారణాలు

ఆసియా మార్కెట్లలో వరి సాగుపై వాతావరణ పరిస్థితుల ప్రభావం, రవాణా, లాజిస్టిక్స్ వ్యయాలు పెరగడం వంటి అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ఫిలిప్పీన్స్, ఆఫ్రికా దేశాలు, పశ్చిమాసియా నుంచి బియ్యానికి దిగుమతి డిమాండ్ స్థిరంగా కొనసాగుతోంది. దీనికి తోడు దేశీయంగా ఖరీఫ్ సీజన్ వరి సాగు విస్తీర్ణం, వర్షపాత సరళిలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా దిగుబడి అంచనాలపై ఆందోళనలు నెలకొన్నాయి. దాంతో భారతీయ మార్కెట్లోనూ ధరలు పెరుగుతున్నాయి.

భారత మార్కెట్, ఎగుమతుల తీరు

ప్రపంచ మార్కెట్లో భారతదేశం తన పోటీతత్వాన్ని కాపాడుకుంటూనే నాణ్యమైన బాస్మతీయేతర, బాస్మతి బియ్యం ఎగుమతులను కొనసాగిస్తోంది. కొత్త పంట మార్కెట్లోకి వస్తున్నప్పటికీ దేశీయంగా మిల్లులు, ఎగుమతిదారుల మధ్య డిమాండ్ కారణంగా ధరలు మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా నాణ్యమైన బియ్యంకు అంతర్జాతీయంగా డిమాండ్ నెలకొనడంతో భారతీయ ఎగుమతిదారులు సానుకూల ధోరణిని కనబరుస్తున్నారు.

వియత్నాంలో సరికొత్త గరిష్టాలు

మరోవైపు, వియత్నాం ఎగుమతి మార్కెట్లోనూ ఇదే రకమైన ట్రెండ్ కనిపిస్తోంది. వియత్నాంకు చెందిన 5% బ్రోకెన్ (కఫా) బియ్యం ధరలు గరిష్ట స్థాయిని తాకుతూ గత రెండేళ్లలో ఎన్నడూ లేని ధర పలుకుతుంది. అక్కడి స్థానిక కరెన్సీ ఒత్తిళ్లు, ఎగుమతుల వేగం మందగించడం, అంతర్జాతీయ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరుగుతుండటంతో వియత్నాం రేట్లు పైకి కదిలాయి.

పండుగ సీజన్‌లో తగ్గిన ఫోన్లు, టీవీల అమ్మకాలు

దుకాణాల్లో పేరుకుపోయిన స్టాక్.. కంపెనీల కీలక నిర్ణయం!



దసరా, దీపావళి వంటి పెద్ద పండుగల వేళ.. కొత్త మొబైల్ ఫోన్ కొనాలని, ఇంట్లో టీవీ మార్చుకోవాలని చాలామంది భావిస్తుంటారు. ఈ సమయంలో కంపెనీలు కూడా భారీ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులను ఆకర్షిస్తాయి. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. పండగల సీజన్‌లోనూ స్మార్ట్‌ఫోన్లు, టీవీల అమ్మకాలు ఆశించిన స్థాయిలో జరగలేదు. దీంతో తయారీ సంస్థలు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నాయి. రానున్న రెండు మూడు నెలల్లో ఉత్పత్తిని ఎప్పటితో పోలిస్తే 20 శాతం వరకు తగ్గించాలని భావిస్తున్నాయి. మరోవైపు మార్కెట్లో అమ్ముడుపోని స్టాక్ పేరుకుపోవడం కంపెనీలకు కొత్త సవాలుగా మారింది.

20 శాతం వరకు తగ్గనున్న ఉత్పత్తి!

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. మొబైల్ ఫోన్లు, టీవీల తయారీ సంస్థలు వచ్చే రెండు మూడు నెలల్లో ఉత్పత్తిని ప్రణాళికాబద్ధమైన స్థాయితో పోలిస్తే 20 శాతం వరకు తగ్గించే అవకాశం ఉంది. ఈ పండగ సీజన్‌లో గత ఏడాదితో పోలిస్తే యూనిట్ల వారీగా అమ్మకాలు దాదాపు 25 శాతం పడిపోయినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా పండగల సమయంలో డిమాండ్ భారీగా ఉంటుందనే అంచనాతో కంపెనీలు ముందుగానే పెద్ద మొత్తంలో ఉత్పత్తులను తయారు చేస్తాయి. రిటైల్ దుకాణాలు, ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సరిపడా స్టాక్ పంపిస్తాయి. కానీ ఈసారి వినియోగదారుల నుంచి ఆశించిన స్పందన రాకపోవడంతో ఇప్పటికే ఉన్న ఉత్పత్తులే అమ్ముడుపోకుండా మిగిలిపోయాయి. దీంతో కొత్తగా తయారు చేసే ఉత్పత్తుల సంఖ్యను తగ్గించి, పాత స్టాక్‌ను విక్రయించడంపై కంపెనీలు దృష్టి పెట్టనున్నాయి.

పండగల సీజన్‌లో 25 శాతం తగ్గిన అమ్మకాలు

మొబైల్ ఫోన్లు, టీవీల వ్యాపారానికి ఓనం నుంచి దీపావళి వరకు ఉండే సమయం చాలా కీలకం. ఏడాది మొత్తం అమ్మకాల్లో ఈ పండగల సీజన్ వాటా సుమారు 30 శాతంగా ఉంటుందని పరిశ్రమ అంచనా. అలాంటి కీలక సమయంలోనే ఈసారి అమ్మకాలు దాదాపు 25 శాతం తగ్గడం తయారీ సంస్థలను ఆందోళనకు గురిచేస్తోంది.

ఇదే సమయంలో 2026 జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య కూడా స్మార్ట్‌ఫోన్లు, టీవీల యూనిట్ అమ్మకాలు గతేడాదితో పోలిస్తే 10 శాతానికి పైగా తగ్గినట్లు నివేదిక పేర్కొంది. పండగల సీజన్‌లో అమ్మకాలు పెరిగి ఈ నష్టాన్ని భర్తీ చేస్తాయని కంపెనీలు ఆశించాయి. కానీ డిమాండ్ పుంజుకోకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది.

కస్టమర్లలో ఎందుకు ఆసక్తి తగ్గిపోతుంది?

అమ్మకాలు తగ్గడానికి ప్రధాన కారణాల్లో వినియోగదారుల కొనుగోలు ఆసక్తి మందగించడం ఒకటి. దీనికి తోడు మెమరీ చిప్‌ల ధరలు పెరగడం కూడా ప్రభావం చూపుతోంది. చిప్‌ల ధరల పెరుగుదలతో తయారీ వ్యయాలు అధికమవుతున్నాయి. ఫలితంగా కొన్ని మొబైల్ ఫోన్లు, టీవీల ధరలు కూడా పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే నిత్యావసరాలు, ఇతర ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు కొత్త ఫోన్ లేదా టీవీ కొనుగోలును వాయిదా వేస్తున్నారు. దీంతో మార్కెట్లో డిమాండ్ తగ్గి, రిటైలర్లు, డిస్ట్రిబ్యూటర్ల వద్ద అమ్ముడుపోని ఉత్పత్తుల నిల్వలు పెరుగుతున్నాయి.

ఇక ఫోన్లు, టీవీల ధరలు తగ్గుతాయా?

ఉత్పత్తిని తగ్గిస్తున్నాయనే కారణంతో వెంటనే మొబైల్ ఫోన్లు, టీవీల ధరలు పెరుగుతాయని లేదా తగ్గుతాయని చెప్పలేం. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న స్టాక్, వినియోగదారుల నుంచి వచ్చే డిమాండ్, కంపెనీల ధరల విధానంపై ఇది ఆధారపడి ఉంటుందని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. అమ్మకాలు ఇలాగే మందకొడిగా కొనసాగితే పాత స్టాక్‌ను విక్రయించేందుకు కంపెనీలు, రిటైలర్లు ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

బాస్ సర్‌ప్రైజ్.. ఉద్యోగికి రూ.4 కోట్ల కారు గిఫ్ట్!

ఉద్యోగంలో మంచి పనితీరును కనపరిస్తే.. బాస్ నుంచి ప్రశంసలు లభిస్తాయి, ఇంకా బాగా పనిచేస్తే ప్రమోషన్లు, బోనస్‌లు వస్తాయి. కానీ ఒక ఉద్యోగి తన పనితీరుతో ఏకంగా రూ.కోట్ల విలువైన కారును గిఫ్ట్‌గా అందుకుంటే మాత్రం అది నిజంగా ప్రత్యేకమనే చెప్పాలి. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. దుబాయ్‌కు చెందిన రిచ్‌కీ ప్రాపర్టీస్ కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ దబన్ ఓత్మాన్ తమ ఉద్యోగికి ఈ సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు. సంస్థలో రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా పనిచేస్తున్న నటాలియా చావెజ్‌కు ఖరీదైన కారును గిఫ్ట్‌గా అందించారు. దీనికి కారణం ఆమె సాధించిన అసాధారణ విజయం. గత రెండేళ్లలో నటాలియా ఏకంగా 500 మిలియన్ డాలర్లకు పైగా విలువైన రియల్ ఎస్టేట్ డీల్స్‌ను పూర్తి చేశారు. కంపెనీ మూడో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ఈ గిఫ్ట్ అందించారు. ఈ వేడుకలో నటాలియాను 2026 సంవత్సరానికి గాను టాప్ పెర్ఫార్మర్‌గా ప్రకటించారు. దీంతో ఆమె వేదికపైకి వెళ్లి సీఈఓ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇక అవార్డు తీసుకున్న తర్వాత తిరిగి తన సీటుకు వెళ్లబోతుండగా సీఈఓ ఆమెను ఆపారు. ఇంకా కార్యక్రమం పూర్తికాలేదని, మరో సర్‌ప్రైజ్ ఉందంటూ.. అందరిలో ఆసక్తి పెంచారు. ఆ తర్వాత కౌంట్‌డౌన్ ప్రారంభించి, రిబ్బన్ కటింగ్ ద్వారా కొత్త నీలిరంగు లంబోర్గిని ఉరుస్ కారును ఆమెకు చూపించారు. అంతే.. ఒక్కసారిగా నటాలియా ఆనందంలో



మునిగిపోయారు. కేవలం అవార్డు మాత్రమే వస్తుందని భావించిన ఆమెకు ఇంత ఖరీదైన కారు గిఫ్ట్‌గా రావడంతో ఆశ్చర్యపోయారు. లంబోర్గిని ఉరుస్ కారు ధర విషయానికి వస్తే.. దుబాయ్ మార్కెట్లో దీని ధర సుమారు 9 లక్షల నుంచి 15.5 లక్షల ఖాజూ దిర్హామ్‌ల మధ్య ఉంటుంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.2.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు ఉంటుంది. లంబోర్గిని ఉరుస్‌లో 4.0 లీటర్ ట్విన్ టర్బో ఎ8 పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 6000 తీజూఎ వద్ద 657 ఎక్టజూ పవర్, 2,300 తీఎజూ వద్ద 850 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 8-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో లభించే ఈ కారు ఆల్ వీల్ డ్రైవ్ సిస్టమ్ పొందుతుంది. కేవలం 3.5 సెకన్లలోనే 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. దీని టాప్ స్పీడ్ గంటకు 306 కిలోమీటర్లు.

'న్యూజిలాండ్ టూర్‌లో మా లక్ష్యం అదే'

కోచ్ గంభీర్ ప్లాన్స్‌ను బయటపెట్టిన వరుణ్

న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ భారత్ 3-0తో కైవసం

మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవడమే లక్ష్యమన్న వరుణ్

గంభీర్ సూచనలను వెల్లడించిన వరుణ్

భారత బ్యాటర్లపై స్పిన్నర్ ప్రశంసలు

తన ఫిట్‌నెస్ మెరుగైందన్న వరుణ్



న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌ను ఇప్పటికే 3-0తో కైవసం చేసుకున్నా.. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవడమే తమ లక్ష్యమని భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్పష్టం చేశాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రతి మ్యాచ్‌నూ గెలవాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తమకు సూచించారని తెలిపాడు. సిరీస్ గెలిచేశామనే ధీమాతో కాకుండా, మిగిలిన రెండు మ్యాచ్‌లను కూడా కీలకంగా తీసుకుంటామని చెప్పాడు. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా శుక్రవారం నాలుగో టీ20కి ముందు వరుణ్ మాట్లాడాడు. "ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రతి మ్యాచ్‌లోనూ గెలవాలని గంభీర్ మొదటే చెప్పారు. అదే మా లక్ష్యం. మిగిలిన రెండు మ్యాచ్‌లను రెండు మ్యాచ్‌ల సిరీస్‌గా భావిస్తున్నాం. ఆ రెండింటిలోనూ గెలవాలి" అని పేర్కొన్నాడు.

వెల్లింగ్టన్‌లో జరిగిన మూడో టీ20లో భారత్ 199 పరుగుల లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదించింది. భారత బ్యాటర్ల దూకుడును వరుణ్ ప్రశంసించాడు. అంతకుమించిన ప్రదర్శన చేయడం కష్టమేనని, అయితే మరోసారి అదే తరహా ఆటను చూడాలని ఆశిస్తున్నట్లు చెప్పాడు. చిన్న మైదానాలు, ఇలాంటి పిచ్‌లపై ఆడటానికి భారత బ్యాటర్లు అలవాటు పడటం జట్టుకు కలిసొచ్చిందని అభిప్రాయపడ్డాడు. ఇటీవల గాయంతో ఇబ్బందిపడిన వరుణ్ ప్రస్తుతం తాను మెరుగైన స్థితిలో ఉన్నట్లు తెలిపాడు. సెప్టెంబర్‌లో అఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్ సందర్భంగా పక్కటెముకల పక్కన కండరాల గాయానికి గురైన అతడు.. ఆసియా క్రీడలతో పాటు జపాన్‌తో జరిగిన ఏకైక టీ20కి దూరమయ్యాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ఎంపికైనా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లోనూ ఆడలేదు. "ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నా. అదేందుకు సిద్ధంగా ఉన్నా" అని తన ఫిట్‌నెస్‌పై స్పష్టత ఇచ్చాడు. భారత జట్టులో పెరుగుతున్న పోటీ గురించి కూడా వరుణ్ స్పందించాడు. దేశంలో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఎక్కువగా ఉన్నందున జట్టులో చోటు కోసం నిరంతరం శ్రమించాల్సిందేనని చెప్పాడు. ఇంటికి వెళ్లిన తర్వాత కూడా విశ్రాంతికే పరిమితం కాకుండా, తనను తాను మెరుగుపరుచుకుంటూ మంచి ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నించాలని తెలిపాడు.

ముంబై ఇండియన్స్‌లో భారీ మార్పులు.. బ్యాటింగ్ కోచ్‌గా రాబిన్ ఊతప్ప!

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ సిబ్బందిలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. భారత మాజీ స్టార్ క్రికెటర్ రాబిన్ ఊతప్పను తమ కొత్త బ్యాటింగ్ కోచ్‌గా నియమించినట్లు ప్రకటించింది. ఇప్పటివరకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న కీరన్ పొలార్డ్‌కు హెడ్ కోచ్‌గా ప్రమోషన్ లభించడంతో, ఆ స్థానంలోకి ఊతప్పను తీసుకువచ్చింది. గత ఐపీఎల్ 2026 సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలు సాధించి తొమ్మిదో స్థానంలో నిలిచిన నేపథ్యంలో ముంబై యాజమాన్యం ఈ ప్రక్షాళన చర్యలు చేపట్టింది. కొన్ని రోజుల క్రితమే శ్రీలంక దిగ్గజం మహేల జయవర్ధనే స్థానంలో కీరన్ పొలార్డ్‌ను హెడ్ కోచ్‌గా నియమించిన ముంబై, ఇప్పుడు పూర్తిస్థాయిలో కొత్త బృందాన్ని సిద్ధం చేసింది. రాబిన్ ఊతప్ప నియామకాన్ని సోషల్ మీడియాలో ప్రకటిస్తూ.. "ఆటపై అద్భుతమైన అవగాహన, యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేసే స్పష్టత ఉన్న రాబిన్‌కు తిరిగి స్వాగతం" అని ముంబై ఇండియన్స్ పేర్కొంది. ఊతప్ప 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో ముంబై తరఫున ఆడటం విశేషం. ఈ మార్పుల్లో భాగంగా బౌలింగ్ కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ పేసర్ మిచెల్ మెక్‌క్లెనగన్‌ను, ఫీల్డింగ్ కోచ్‌గా టి. దిలీప్‌ను, డెవలప్‌మెంట్ బౌలింగ్ కోచ్‌గా ధవళ్ కులకర్ణిని నియమించారు. దీంతో హెడ్ కోచ్ పొలార్డ్ నేతృత్వంలో కొత్త కోచింగ్ బృందం ఏర్పడింది. గురువారం నాడు బౌలింగ్ కోచ్‌లు లసిత్ మలింగ, పరాస్ మాంబ్రే, ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హోప్‌కిన్‌సన్‌లు జట్టును వీడుతున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించిన సంగతి తెలిసిందే. 2007లో టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడైన ఊతప్ప, తన ఐపీఎల్ కెరీర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లకు



ప్రాతినిధ్యం వహించాడు. 2014లో 660 పరుగులతో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. ఇక కొత్త బౌలింగ్ కోచ్ మెక్‌క్లెనగన్ 2015-2020 మధ్య ముంబై తరఫున ఆడి నాలుగుసార్లు టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ భారత జట్టుతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2024, 2026 టీ20 ప్రపంచకప్‌లు గెలిచిన భారత జట్టు కోచింగ్ బృందంలో ఆయన సభ్యుడిగా ఉన్నారు. మొత్తంమీద గత సీజన్‌లోని వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని, పాత ఆటగాళ్ల అనుభవాన్ని జోడించి, రాబోయే సీజన్‌లో బలంగా పుంజుకోవాలని ముంబై ఇండియన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

స్పోర్ట్స్

టీమిండియాకు బిగ్ షాక్.. న్యూజిలాండ్ సిరీస్‌కు స్టార్ పేసర్ ఔట్!




న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. తొడ కండరాల గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో అతడిని జట్టు నుంచి తప్పిస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. మ్యాచ్‌లు ఆడేందుకు అవసరమైన పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరికొంత సమయం పడుతుందని వెల్లడించింది. వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా ప్రసిద్ధ్ కృష్ణ తొడ కండరాలకు గాయమైంది. అప్పటి నుంచి అతడు కోలుకుంటున్నాడు. అయితే మ్యాచ్‌లు ఆడేందుకు అవసరమైన బౌలింగ్ భారాన్ని తట్టుకునే స్థాయికి ఇంకా చేరుకోలేదు. దీంతో న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్‌లో అతడికి అవకాశం లేకుండా పోయింది.

భారత్-ఏ జట్టుతో మ్యాచ్ ప్రాక్టీస్

ప్రసిద్ధ్ కృష్ణ త్వరలోనే భారత్-ఏ జట్టుతో కలవనున్నాడు. న్యూజిలాండ్-ఏతో జరిగే చివరి నాలుగు రోజుల మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. అయితే ఇందుకోసం ముందుగా 'రిటర్న్ టు ప్లే' (ఆర్‌టీపీ) ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. ఈ మ్యాచ్ ద్వారా ప్రాక్టీస్ పొందడంతో పాటు టెస్టు సిరీస్‌కు సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.

సిరాజ్, నితీశ్ రెడ్డికి కొత్త బాధ్యతలు

మరో పేసర్ మహమ్మద్ సిరాజ్ అక్టోబర్ 31 నుంచి ప్రారంభమయ్యే రెండో నాలుగు రోజుల మ్యాచ్ కోసం భారత్-ఏ జట్టుతో చేరనున్నాడు. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి మాత్రం నవంబర్ 4న జరిగే తొలి వన్డేలో భారత్ తరఫున ఆడతాడు. ఆ తర్వాత భారత్-ఏ జట్టుతో కలుస్తాడు. నవంబర్ 19 నుంచి ప్రారంభమయ్యే రెండు టెస్టుల సిరీస్‌కు ఆటగాళ్లను సిద్ధం చేయడంలో భాగంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు.



రెండు భాగాలుగా రౌడీ జనార్ధన్

తొలిసారి విజయ్‌తో కీర్తి సురేష్ జోడి

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'రణబాలి'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన.. ప్రస్తుతం 'రౌడీ జనార్దన' అనే మాస్ రూరల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. 'రాజా వారు రాణి గారు' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రవికిరణ్ కోలా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అభిమానుల్లో మంచి అంచనాలు ఏర్పడగా.. తాజాగా సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'రౌడీ జనార్దన' సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం మొదలైంది. కథా పరిధి, సినిమాలోని అంశాల నేపథ్యంలో రెండు భాగాలుగా తీసుకొస్తే బాగుంటుందనే అభిప్రాయంతో చిత్ర బృందం ఉన్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే ఈ వార్తలపై నిర్మాతలు లేదా దర్శకుడు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతుందా? లేక ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇటీవల టాలీవుడ్‌లో రెండు భాగాలుగా సినిమాలను విడుదల చేసే విధానం పెరిగింది. కథకు విస్తృతమైన పరిధి ఉన్నప్పుడు, పాత్రలు మరియు కథాంశాలను మరింత వివరంగా చూపించడానికి దర్శకులు ఈ పద్ధతిని ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ సినిమా కూడా రెండు భాగాలుగా వస్తుందనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ జోడీపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కీర్తి సురేష్‌కు కథలో ఎలాంటి పాత్ర ఇచ్చారు? విజయ్‌తో ఆమె కెమిస్ట్రీ ఎలా ఉండబోతోంది? అనే విషయాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. 'రౌడీ జనార్దన'ను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. క్రిస్టో జేవియర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే మాస్ యాక్షన్ కథగా ఈ సినిమా రూపొందుతోంది. విజయ్ దేవరకొండ మాస్ ఇమేజ్‌కు తగిన కథ, రవికిరణ్ కోలా దర్శకత్వం, కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించడం ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి.





'ఛావా' దర్శకుడి కొత్త సినిమా

శ్రద్ధా కపూర్ 'ఈతా' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించిన 'ఛావా' చిత్రానికి దర్శకత్వం వహించిన టాలెంటెడ్ డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'ఈతా' ప్రముఖ నటి శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. మహారాష్ట్ర సాంస్కృతిక జానపద కళాకారిణి, లావణీ లెజెండ్ విఠాబాయి నారాయణ్‌గావ్‌కర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ బయోపిక్ రూపొందుతోంది. ఈ చిత్రంలో శ్రద్ధా కపూర్ విఠాబాయి పాత్రలో పరకాయ ప్రవేశం చేసి కనిపించనున్నారు. ఆమె కెరీర్‌లో ఇదొక మైలురాయిగా నిలిచే పాత్ర అని ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. మహారాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే లావణీ నృత్య రూపం మరియు ఒక సాధారణ మహిళా కళాకారిణి అసాధారణ విజయాలు సాధించే ప్రయాణాన్ని ట్రైలర్‌లో అత్యద్భుతంగా హైలైట్ చేశారు. ప్రముఖ నిర్మాత దినేష్ విజాన్ మాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో టాలెంటెడ్ యాక్టర్ రణ్‌దీప్ హూడా కూడా ఒక కీలకమైన పాత్రలో నటిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY MUPPIRISETTY JAGADEESH, On behalf of CATERWEALTH MEDIA LLP, PRINTED at M/S. SREE SESHASAI ENTERPRISES, D.NO. NEW. 3-88, OLD. 3-22, GOSALA, CHANDRA THEATER ROAD, PENAMALURU-521151, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT CATERWEALTH MEDIA LLP, 3RD FLOOR, 59-12-9A, FIRST LINE, GAYATHRI NAGAR, VIJAYAWADA, NTR DISTRICT, ANDHRA PRADESH. EDITOR: MUPPIRISETTY JAGADEESH. RNI REGD NO. APTEL/2016/70247, Email I D : mahanagarap@gmail.com Phone : 9044417999